PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267

తెలుగు దినపత్రిక

సంపుటి: 6 సంచిక: 75, పేజీలు - 08

శనివారం, సెప్టెంబర్ 12, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD


**ప్రజలకు / పాఠకులకు ముఖ్య విజ్ఞప్తి**

"ప్రజాప్రశ్న" దినపత్రిక పేరు చెప్పుకొని ఎవరైనా డబ్బులు, విరాళాలు, ప్రకటనల పేరుతో నగదు లేదా ఇతర రూపంలో డిమాండ్ చేస్తే దయచేసి నమ్మవద్దు.

అలాంటి వ్యక్తుల వివరాలను వెంటనే మా దృష్టికి తీసుకురండి. ప్రజల ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత వ్యక్తులపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

- ప్రజాప్రశ్న యాజమాన్యం






# ఫలించిన నలుగురి జర్నలిస్టుల శ్రమ



## - అనలాగ్ (కల్తీ) పనీర్‌కు అడ్డుకట్ట.. గెజిట్ విడుదల

- కల్తీ పన్నీర్ దందాపై వరుస కథనాలు, అధికారుల దృష్టికి అక్రమ సరఫరా కేంద్రాలు
- సికింద్రాబాద్ నుంచి తిరుమలగిరి, కుషాయిగూడ, హబ్సిగూడ, మేడిపల్లి వరకు వెలుగులోకి తెచ్చిన వ్యవహారం..
- ప్రభుత్వం స్పందించడంతో కల్తీ పన్నీర్‌పై కఠిన చర్యలు
- కల్తీ పన్నీర్ వ్యవహారంలో ప్రభుత్వం స్పందించడంపై జర్నలిస్టుల హర్షం



మహిళా జర్నలిస్టుపై దాడికి తెగపడ్డ దృశ్యం



జర్నలిస్టుపై దాడి చేస్తున్న దృశ్యం



మహిళ జర్నలిస్టు నుండి దౌర్జన్యంగా ఫోన్ లాక్కున్న దృశ్యం


**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ పన్నీర్ వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకురావడంలో నలుగురు జర్నలిస్టుల కృషి ఫలించింది. గౌటి రామకృష్ణ, బొడికె వాణి, గంగి కృష్ణ, సతీష్‌లు కలిసి కల్తీ పన్నీర్ తయారీ, ప్యాకింగ్, సరఫరాకు సంబంధించిన పలు అంశాలను పరిశోధనాత్మక కథనాల ద్వారా ప్రజల ముందుకు తీసుకువచ్చారు. పలు ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ విక్రయాలు, సరఫరా తీరును సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి దాడులు జరిగేలా సమాచారం అందించారు.

### అధికార యంత్రాంగాన్ని కదిలించిన కథనాలు

సికింద్రాబాద్, తిరుమలగిరి, మేడిపల్లి, హబ్సిగూడ తదితర ప్రాంతాల్లో కల్తీ పన్నీర్ విక్రయాలు, సరఫరాపై సమాచారం సేకరించిన జర్నలిస్టులు సంబంధిత పోలీసు, ఫుడ్ సేఫ్టీ అధికారులకు వివరాలు అందించినట్లు తెలిపారు. ఎక్కడ తయారు చేస్తున్నారు.? ఎక్కడ ప్యాకింగ్ చేస్తున్నారు.? ఏ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు.? అనే అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా హబ్సిగూడ వీధి నంబర్ 8లో రోడ్డుపైనే పన్నీర్ ప్యాకింగ్ చేస్తున్నారన్న సమాచారాన్ని కూడా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు నలుగురు జర్నలిస్టులు పేర్కొన్నారు. అయితే సకాలంలో స్పందన లేకపోవడంతో పరిస్థితి మరింత తీవ్రమైందని కల్తీ పన్నీర్ మాఫియా సభ్యులు తమ అక్రమ దందాను అడ్డుకుంటున్నారని జర్నలిస్టులపైనే దాడులు చేశారని పేర్కొన్నారు.

### ప్రభుత్వం సీరియస్.. కల్తీకి చెక్

కల్తీ ఆహార పదార్థాలపై వస్తున్న ఫిర్యాదులు, మీడియా కథనాల నేపథ్యంలో పోలీసు, ఫుడ్ సేఫ్టీ యంత్రాంగం వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. ఉన్నతాధికారుల దృష్టికి విషయం వెళ్లడంతో కల్తీ పన్నీర్ సరఫరాపై చర్యలు ముమ్మరమయ్యాయని పేర్కొన్నారు. కల్తీ పన్నీర్‌పై నియంత్రణకు ప్రభుత్వం స్థాయిలో చర్యలు చేపట్టడం ప్రజా ఆరోగ్య పరిరక్షణలో కీలక పరిణామమని గౌటి రామకృష్ణ, బొడికే వాణి, గంగి కృష్ణ, సతీష్ జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. కల్తీ పన్నీర్ సరఫరాకు అడ్డుకట్ట వేయడంలో అధికార యంత్రాంగం మరింత కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.



O/o Commissioner, Telangana Standards Authority for Food and Essential drugs (TG SAFE)

No. 07/FSS/TG SAFE/2026 Dated: 11.09.2026

// PRESS NOTE //

Sub: Food Safety and Standards Act, 2006 - Prohibition of manufacture, processing, storage, distribution, transportation and sale of analogue /non-dairy paneer being manufactured, stored, distributed or sold as "Paneer" or otherwise - Order Notified in official gazette - Issued.

>>> <<<

It is to inform that in exercise of the powers conferred under clause (a) of Sub-section (2) of Section 30 of Food Safety and Standards Act, 2006 and in the interest of public health, Commissioner of Food Safety, Telangana State issued orders prohibiting the manufacture, processing, packing, storage, distribution and sale of non-dairy/artificial paneer/analogue paneer in any form throughout the State of Telangana for a period of one year with immediate effect from 10.09.2026. The order is notified in the official gazette bearing No 807 Dated 10.09.2026

The copy of the gazette notification is enclosed herewith. Hence, the same may be published in the Print and electronic Media for dissemination of information to the general public.

Sd/-
Commissioner
Telangana Standards Authority
for Food and Essential drugs (TG SAFE)

Copy submitted to:-
The Peshi of Commissioner, Telangana Standards Authority for Food and Essential drugs

### కల్తీని ప్రశ్నిస్తే జర్నలిస్టులపైనే కేసులా.?

ఒకవైపు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఆ నలుగురు జర్నలిస్టులు కల్తీ ఆహారంపై వరుస కథనాలు రాయడంతో పాటు, అధికారులకు సమాచారం అందిస్తుంటే, మరోవైపు తమపైనే కేసులు నమోదు కావడం బాధాకరమని నలుగురు జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. హబ్సిగూడ వీధి నెంబర్ 8 లో కల్తీ పన్నీర్ సరఫరా, రోడ్డు పక్కన ప్యాకింగ్ జరుగుతోందన్న సమాచారాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలోనే కల్తీ పన్నీర్ సరఫరాదారుల విషయాలను తీసుకువచ్చి జర్నలిస్టుల పైననే దాడులు చేయడంతో పాటు ఆర్థిక రాజకీయ బలాన్ని ఉపయోగించి తమపై కేసులు నమోదయ్యాయని వారు పేర్కొన్నారు. కల్తీ వ్యవహారాన్ని ప్రశ్నించాల్సిన ఓయూ పోలీసులు జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం పట్ల ప్రజల్లోనూ చర్చ జరుగుతోందని వారు పేర్కొన్నారు. కల్తీ పన్నీర్ మాఫియా సభ్యులు జర్నలిస్టులపై దాడి చేయడం మహిళా జర్నలిస్ట్ అని చూడకుండా ఆమెపై దాడి చేయడంతో పాటు అసభ్య పదజాలాలతో దూషించి బలవంతంగా ఫోన్ లాక్కోవడం జరిగిందని, ఆ వీడియోలు సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో పోలీసు ఉన్నత అధికారులు సైతం ఆ వీడియోలని చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. జర్నలిస్టులపైనే దాడి చేసి వారిపైనే కేసులు పెట్టించారు అంటే ఇక కల్తీ పన్నీర్ మాఫియా బలం ఎంత గట్టిగా ఉందో ఉన్నత అధికారులకే తెలియాలి. అయితే ఈ వ్యవహారంపై సంబంధిత పోలీసు అధికారుల వివరణ కూడా వెలుగులోకి రావాల్సిన అవసరం ఉంది.

### కేసులు పెట్టినా.. ప్రజా ఆరోగ్య పోరాటం ఆగదు

కల్తీ పన్నీర్ వ్యవహారం వెలుగులోకి రావడంతో పోలీసు ఉన్నతాధికారులు, ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవడంపై గౌటీ రామకృష్ణ, బొడికే వాణి, గంగి కృష్ణ, సతీష్ జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం కోసం తాము చేసిన కృషికి ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించడం సంతోషకరమని తెలిపారు.

అయితే కల్తీని వెలుగులోకి తీసుకొచ్చిన జర్నలిస్టులను అధికారులు ఇబ్బందులకు గురిచేసే పరిస్థితులు ఏర్పడటం బాధాకరమన్నారు. పోలీసు శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులు సహకరిస్తే భవిష్యత్తులో మరిన్ని కల్తీ ఆహార కేంద్రాలను వెలుగులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. కల్తీ ఆహారంపై పోరాటం ఒక్క శాఖ బాధ్యత కాదని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు మీడియా, పోలీసు, ఫుడ్ సేఫ్టీ, ప్రభుత్వం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది. కల్తీ దందా వెనుక ఎవరున్నా, ఎంతటి పలుకుబడి ఉన్నా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

---

# పుతిన్‌కు ప్రధాని మోదీ ప్రత్యేక కానుక

## - ఏమిటీ 'తిరుక్కురళ్' ప్రాధాన్యత.?




**న్యూఢిల్లీ(ప్రశ్న న్యూస్)** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ రష్యాలోకి అనువదించిన తమిళ ప్రాచీన కావ్యమైన 'తిరుక్కురళ్' బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ సుమారు రెండు వేల సంవత్సరాల కిందట తిరువళ్ళువర్ రచించిన తిరుక్కురళ్ మానవ జీవితంలోని అన్ని అంశాలను స్పృశిస్తుందని, దీని రష్యన్ అనువాదం ద్వారా ఇరు దేశాల ప్రజల మధ్య సాంస్కృతిక సంబంధాలు మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, రష్యాలు తమ ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించుకోవాలని భావిస్తున్న తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య జరిగిన ఈ చర్చలు ప్రధానంగా ఇరు దేశాల మధ్య ఆర్థిక, పారిశ్రామిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపైనే దృష్టి సారించనున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 100 బిలియన్ల డాలర్లు (రూ. 10,000 కోట్ల డాలర్లు) స్థాయికి తీసుకెళ్లాలనే ప్రతిష్టాత్మక లక్ష్యంతో పాటు,

2లో..

---

# విద్యతోనే సామాజిక మార్పు

## - అసెంబ్లీలో సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

- బడ్జెట్‌లో విద్యకు 15 శాతం కేటాయించాలనేదే లక్ష్యమన్న సీఎం రేవంత్
- 28,163 ప్రభుత్వ విద్యాసంస్థల్లో 28.77 లక్షల మంది విద్యార్థులున్నట్లు వెల్లడి
- ఏడాదిలో 11 వేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చినట్లు ప్రకటన
- 10,600 మంది టీచర్లకు 55 రోజుల్లో నియామక పత్రాలిచ్చినట్లు వెల్లడి



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** విద్యే జీవితాలను మార్చే శక్తి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చదువుకు దూరమైతే ఎంత ఆస్తి ఉన్నా సామాజికంగా వెనుకబడే పరిస్థితి ఉంటుందని చెప్పారు. 2024లో నిర్వహించిన సీపెక్ సర్వేలోనూ ఇదే విషయం వెల్లడైందన్నారు. అక్షరం ఒక్కటే మనిషి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని స్పష్టం చేశారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా తెలంగాణ విద్యా వ్యవస్థను పూర్తిగా మార్చుతున్నామని అసెంబ్లీలో తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థలోని లోపాలను సరిదిద్దేందుకు ప్రత్యేక విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా కొత్త మార్గదర్శకాలు రూపొందించేందుకు కేశవరావు కమిటీని నియమించినట్లు తెలిపారు.

2లో..

---

# వాట్సప్ మెసేజ్‌లపై ఉన్న శ్రద్ధ ఫైళ్లు చూడటంలో లేదా.?

## - అధికారులకు సీఎం చంద్రబాబు క్లాస్

- దస్త్రాల పరిష్కారంలో జాప్యంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం
- నెలరోజుల్లో ప్రభుత్వ ఫైళ్లన్నీ ఆన్‌లైన్‌లోనే నిర్వహించాలని ఆదేశం
- సమావేశానికి రాని అధికారులపై చర్యలు తీసుకోవాలని సీఎస్‌కు సూచన
- క్షేత్రస్థాయి పర్యటనలతో ప్రజా సమస్యలు తెలుసుకోవాలని దిశానిర్దేశం



**అమరావతి(ప్రశ్న న్యూస్)** సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనా వేగంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఫైళ్ల క్లియరెన్స్‌లో జరుగుతున్న ఆలస్యాన్ని ఆయన తీవ్రంగా పరిగణించారు. సరైన సమయంలో ఫైళ్లను క్లియర్ చేయకపోవడం వల్ల ప్రజలకు అందాల్సిన సేవలు ఆలస్యమవుతున్నాయని అధికారులకు గట్టిగా క్లాస్ తీసుకున్నారు. పాలనలో పారదర్శకత, వేగం ఉండాలని పదేపదే చెబుతున్నప్పటికీ అధికారుల ప్రవర్తనలో మార్పు రాకపోవడంపై సీఎం అసహనం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ఎంతో ప్రాధాన్యత కలిగిన కలెక్టర్ల కాన్ఫరెన్సుకు కూడా కొందరు ఉన్నతాధికారులు హాజరు కాకపోవడంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సమీక్షల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల ధైర్యం ఏంటో అర్థం కావడం లేదని నిలదీశారు. కాన్ఫరెన్సుకు గైర్హాజరైన అధికారులందరి నుంచి వెంటనే రాతపూర్వక

2లో..

---

# స్థానిక సంస్థల ఎన్నికలపై షర్మిల కీలక నిర్ణయం

## - మానిటరింగ్ కమిటీ ప్రకటన

2లో..




---

# కొండల్, తొండల్, అనకొండల్ దందా

## - 22ఏ భూబాధితుల భేటీలో సీఎంపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు!



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ భవన్‌లో సెక్షన్ 22ఏ భూ బాధితులతో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తమ్ముడు.. లెట్స్ దూ కుమ్ముడు అన్న రీతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెట్టాపట్టాల్‌వేసుకుని రాష్ట్రాన్ని దోచేసుకుంటున్నారని ఆరోపించారు. కొండల్, తొండల్, అనకొండల్ అంటూ రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల కొండల్ రెడ్డి, పొంగులేటి వర్గీయులను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో భూ దందాలు, ల్యాండ్ కబ్జాలు పరాకాష్ఠకు చేరాయని, అస్మదీయులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. తెలంగాణ రాకముందు రియల్ ఎస్టేట్ రంగానికి ఎలాంటి భరోసా లేదని, కానీ కేసీఆర్ అధికారంలోకి వచ్చిన ఆరు

2లో..

ప్రజాప్రశ్న

హైదరాబాద్ శనివారం 12,సెప్టెంబర్ 2026

## స్థానిక సంస్థల ఎన్నికలపై షర్మిల కీలక నిర్ణయం

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉనికిని చాటుకోవడమే లక్ష్యంగా ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. స్థానిక పోరులో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని వేగవంతం చేయడం కోసం 8 మంది సీనియర్ నాయకులతో కూడిన 'రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీని ఆమె ఏర్పాటు చేశారు. ఈ అత్యున్నత కమిటీకి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యులు, మాజీ మంత్రి రఘువీరారెడ్డిని చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మానిటరింగ్ కమిటీలో మాజీ కేంద్ర మంత్రులు, సీనియర్ నాయకులకు ప్రాధాన్యత కల్పించారు. కమిటీ కన్వీనర్‌గా మాజీ కేంద్ర మంత్రి, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేడీ శీలం బాధ్యతలు నిర్వర్తించనున్నారు. సభ్యులుగా సీడబ్ల్యూసీ సభ్యులు గిడుగు రుద్రరాజు, మాజీ కేంద్ర మంత్రులు పల్లంరాజు, కిల్లి కృపారాణి, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, రాజ్యసభ మాజీ సభ్యుడు, పార్టీ అధికార ప్రతినిధి తులసిరెడ్డిని నియమించారు. వీరితో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించి సోషల్ మీడియా నిర్వహణ, ఎన్నికల సమన్వయ ఇన్చార్జ్ బాధ్యతలను నెల్లూరు డీసీసీ అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డికి అప్పగించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గరిష్ఠ సంఖ్యలో స్థానాలను కైవసం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని మానిటరింగ్ కమిటీకి షర్మిల స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఎన్నికల విధివిధానాల ఖరారు, గెలుపు గుర్రాలైన అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలు, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాల బాధ్యతలను ఈ కమిటీయే చూస్తుందని ఆమె వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మానిటరింగ్ కమిటీతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆదేశించారు.

## కొండల్, తొండల్, అనకొండల్ దందా

నెల్లోనే నీరు, విద్యుత్ సమస్యలను తీర్చి భూముల విలువను ఊహించని స్థాయికి తీసుకెళ్లారని కేటీఆర్ గుర్తుచేశారు. ఒకప్పుడు ఎకరం రూ. 5 లక్షలు ఉన్న భూమి కేసీఆర్ హయాంలో రూ. 50 లక్షలకు పెరిగిందని, దీంతో ప్రజలు భూమిపై పెట్టుబడులు పెట్టేందుకు ధైర్యంగా ముందుకు వచ్చారని తెలిపారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో భూమి కనిపిస్తే బుక్కు పెట్టు జాగా కనిపిస్తే పాగా వేయ్ అనే చందంగా దందాలు నడుస్తున్నాయని విమర్శించారు. గాంధీల పేరు చెప్పుకుని రాష్ట్రాన్ని ఏలుతున్న లీడర్లు గుడదొంగల్లా మారారని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారికంగా ఒక రెవెన్యూ వ్యవస్థ ఉంటే దాని వెనుక అదృశ్య శక్తులతో కూడిన మరో సమాంతర రెవెన్యూ సామ్రాజ్యం నడుస్తోందని కేటీఆర్ సంచలన ఆరోపణ చేశారు. ఫైళ్లు ఎవరి ఆదేశాల మేరకు కదులుతున్నాయో, అసైన్డ్ భూములు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. లగచర్లలో తమ అల్లుడికి భూములు కట్టబెట్టడానికి గిరిజనుల పొలాలను గుంజుకున్నారని, హైదరాబాద్ చుట్టూ ఉన్న రూ. వేల కోట్ల విలువైన 10 వేల ఎకరాల భూములపై సీఎం రేవంత్ రెడ్డి కన్ను పడిందని విమర్శించారు. మూసీ ముసుగులోనూ, ఫ్యూచర్ సిటీ పేరుతోనూ పెద్ద ఎత్తున రియల్ దందాకు తెరలేపారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో కొంగరకలాన్‌కు ఫాక్స్‌కాన్ వంటి దిగ్గజ కంపెనీ తెచ్చి ప్రాంత రూపురేఖలు మార్చితే, రేవంత్ రెడ్డి మాత్రం రూ. 200 కోట్ల విలువైన భూమిని తన తమ్ముడికి చెందిన కంపెనీకి కేవలం రూ. 7 కోట్లకే అడ్డికి పావుశేరు లెక్కన కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించారు. రూ. 1,000 కోట్ల మాయాజాలానికి తెరతీసి కొంగరకలాన్ భూములను కాజేసే కుట్ర జరుగుతోందన్నారు. భూములు ఇచ్చేందుకు నిరాకరించిన సామాన్యుల స్థలాలను ఉద్దేశపూర్వకంగానే నిషేధిత జాబితా అయిన 22ఏ కింద పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. గతంలో ధరణి పోర్టల్‌లో బయోమెట్రిక్ వేలిముద్ర పడితే తప్ప అంగుళం భూమి కూడా మారేది కాదని, కానీ నేటి కాంగ్రెస్ భూభారతి అవతారంలో భూముల గోల్‌మాల్‌ను యథేచ్ఛగా నడిపిస్తున్నారని ధ్వజమెత్తారు. సెక్షన్ 22ఏ ఆధారంగా ఓ ముఠాను ఏర్పాటు చేసుకుని అమాయక ప్రజల ఆస్తులను గుంజుకుంటున్న ఈ కుంభకోణంపై ప్రభుత్వం తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బాధితుల తరపున బీఆర్ఎస్ పోరాడుతుందని, ప్రభుత్వం చేస్తున్న ఈ అక్రమాలపై న్యాయపరంగా, ప్రజాక్షేత్రంలోనూ నిలదీస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## పుతిన్‌కు ప్రధాని మోదీ ప్రత్యేక కానుక

బిజినెస్-టు-బిజినెస్ (బీ2బీ) అవకాశాలను పెంచడం, రష్యన్ మార్కెట్‌లో భారతీయ కంపెనీలకు మెరుగైన ప్రవేశాన్ని కల్పించడం వంటి అంశాలపై ఇరు నాయకులు చర్చించనున్నారు. పారిశ్రామిక సహకారం కూడా ఈ చర్చల్లో ప్రముఖంగా నిలవనుంది. ముఖ్యంగా రెండు దేశాల మధ్య తయారీ, పారిశ్రామిక భాగస్వామ్యాలను బలోపేతం చేసే లక్ష్యంతో తీసుకొచ్చిన 'ఇన్నోప్రామ్ ఇండియా' ఇనీషియేటివ్‌పై ప్రత్యేకంగా దృష్టి పెట్టనున్నారు. ఇందులో రైల్వేలు, టన్నెలింగ్ (సొరంగ మార్గాల నిర్మాణం), ఉక్కు రంగానికి సంబంధించిన కీలక అంశాలు ఉన్నాయి.దీనితో పాటు, పౌర అణు ఇంధన రంగంలో 'న్యూక్లియర్ ఫ్యూయల్ సైకిల్', లైఫ్-సైకిల్ మద్దతు వంటి అంశాలలో భాగస్వామ్యాన్ని విస్తరించేందుకు ఇరు పక్షాలు కసరత్తు చేస్తున్నాయి. వ్యూహాత్మక, ఉన్నత సాంకేతిక పరిశ్రమలకు అత్యంత కీలకమైన ఖనిజాల సరఫరా గొలుసును బలోపేతం చేయడానికి రష్యాతో సహకారాన్ని పెంపొందించుకోవడంపై కూడా చర్చలు జరగనున్నాయి. అలాగే, వ్యూహాత్మక ఉమ్మడి భాగస్వామ్య ప్రాజెక్టుల ద్వారా ఎరువుల తయారీలో సహకారాన్ని పెంచుకోవడంపై ఇరు దేశాలు దృష్టి సారించనున్నాయి. భారత్‌కు అవసరమైన ఎరువుల సరఫరాలో రష్యా ఇప్పటికీ కీలకమైన భాగస్వామిగా ఉంది. మరోవైపు, నైపుణ్యం కలిగిన భారతీయ కార్మికులు, నిపుణులు రష్యాకు వెళ్లే అవకాశాలను మరింత పెంచడం, వారి రాకపోకలను సులభతరం చేయడం వంటి విషయాలు కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చినట్లు సమాచారం.

## విద్యతోనే సామాజిక మార్పు

ప్రస్తుతం రాష్ట్రంలోని 28,163 ప్రభుత్వ విద్యాసంస్థల్లో 28.77 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని వివరించారు. వీరికి 1.57 లక్షల మంది సిబ్బంది సేవలు అందిస్తున్నారని చెప్పారు. జెన్ జీతో పాటు జెన్ ఆల్ఫా, జెన్ బీటా తరాల భవిష్యత్తును తరగతి గదుల్లోనే తీర్చిదిద్దుతామని అన్నారు.ఉపాధ్యాయుల నియామకంలో తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

గత ప్రభుత్వం పదేళ్లలో 7,857 మంది టీచర్లను మాత్రమే నియమించిందని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 11 వేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చామని వెల్లడించారు. ఎలాంటి అవినీతికి అవకాశం లేకుండా 55 రోజుల్లో 10,600 మంది ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందించామని తెలిపారు. రైట్ టు ఎడ్యుకేషన్ ప్రకారం 30 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉండాలి, తెలంగాణలో 17 మందికే ఒక ఉపాధ్యాయుడు ఉన్నారని వివరించారు. విద్యా రంగానికి గతంలో తగ్గుతూ వచ్చిన బడ్జెట్ కేటాయింపులను తమ ప్రభుత్వం పెంచుతోందని సీఎం చెప్పారు. అసెంబ్లీ సభ్యులు ఇచ్చిన సూచనలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా తెలంగాణ విద్యార్థులను తయారు చేయడమే లక్ష్యమన్నారు. దేశంలో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలకు పునాదులు వేసిన పండిట్ నెహ్రూ ఆలోచనలతో ముందుకు సాగుతామని తెలిపారు. భవిష్యత్ తరాలకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

## వాట్సప్ మెసేజ్‌లపై ఉన్న శ్రద్ధ ఫైళ్లు చూడటంలో లేదా.?

వివరణ సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌ను సీఎం చంద్రబాబు ఆదేశించారు. అధికారుల పనితీరును అంచనా వేసే ఐఏఎస్ అధికారుల 360 డిగ్రీల నివేదికను అందరి అభిప్రాయాలను ప్రాతిపదికగా తీసుకుని పక్కాగా తయారు చేస్తామని హెచ్చరించారు.ఫైళ్ల నిర్వహణపై స్పష్టమైన ఆదేశాలు ఇస్తూ, రెండు రోజులు లేదా అంతకంటే తక్కువ సమయంలో ఫైళ్లను క్లియర్ చేసిన అధికారులకు సీఎం అభినందనలు తెలిపారు. అదే సమయంలో జీరో డే లోనే ప్రాసెస్ పూర్తి చేసిన వారికి ప్రత్యేక అభినందనలు అందజేశారు. అయితే, కొన్ని శాఖల్లో ఫైళు క్లియర్ చేయడానికి మంత్రులు కూడా 4 రోజుల వరకు సమయం తీసుకుంటున్నారని, వారు మరింత వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కార్యదర్శులు కేవలం ఏసీ గదులకే పరిమితం కాకుండా తప్పనిసరిగా క్షేత్రస్థాయి పర్యటనలు చేసి ప్రజల నుంచి నేరుగా ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని స్పష్టం చేశారు.పరిపాలనను పూర్తిగా డిజిటలైజ్ చేసే దిశగా సీఎం చంద్రబాబు కీలక గడువు విధించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు రాబోయే నెల రోజుల్లోగా 100 శాతం ఆన్‌లైన్ ద్వారా మాత్రమే ఫైళ్ల నిర్వహణ చేపట్టాలని స్పష్టం చేశారు. ఇకపై ఎక్కడైనా మాన్యువల్ ఫైళ్లు రన్ చేస్తే దానిని తీవ్రమైన నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తామని, బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మాన్యువల్ ఫైళ్ల నిర్వహణ విధానాన్ని పూర్తిగా తుడిచిపెట్టేలా నెల రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని, మంత్రులు కూడా దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వేగవంతమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని, అందులో అధికారుల నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు. ఫీడ్‌బ్యాక్ వ్యవస్థ ఆధారంగా అధికారుల పెర్ఫార్మెన్స్‌ను నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. ఇప్పటికైనా మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు సమన్వయంతో పనిచేసి ఫైళ్ల క్లియరెన్స్ వేగవంతం చేయాలని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు వేగంగా ప్రజలకు చేరేలా చూడాలని సదస్సు వేదికగా సీఎం ఆదేశించారు.

## రిటైర్డ్ ఆర్మీ అధికారి ఇంట్లోనే ఆయుధాలు

### - సంచలన వివరాలు వెల్లడించిన డీజీపీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ బొల్లారంలోని 20 మద్రాస్ రెజిమెంట్ ఆర్మీ ఆర్మరీలో ఆయుధాలు, భారీగా బుల్లెట్లు మాయమైన కేసును తెలంగాణ పోలీసులు, మిలటరీ ఇంటెలిజెన్స్, ఎన్ఐఏ సంయుక్తంగా ఛేదించాయి. దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన ఈ హై-ప్రొఫైల్ కేసు పురోగతిపై తెలంగాణ డీజీపీ ప్రెస్ మీట్ నిర్వహించి, దర్యాప్తు వివరాలను మీడియాకు వెల్లడించారు. గత 10 రోజులుగా సాగిన ఉత్కంఠకు తెరదించుతూ, చోరీకి గురైన ఆయుధాలను రికవరీ చేయడంతో పాటు ఈ దందాల వెనుక ఉన్న ఇంటి దొంగల స్కెచ్‌ను పూర్తి ఆధారాలతో బయటపెట్టారు.ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు వివరాలను వెల్లడిస్తూ, ఇది బయటి వ్యక్తులు వచ్చి ఒకే రోజులో చేసిన చోరీ కాదని, ఆర్మీ క్యాంప్‌లోని అంతర్గత సిబ్బంది పక్కా ప్లాన్ ప్రకారం మూడు నెలలుగా దశలవారీగా చేసిన అక్రమ తరలింపు అని డీజీపీ స్పష్టం చేశారు. ఆర్మరీ లోపల భద్రతా లోపాలను ఆసరాగా చేసుకుని, రాత్రి వేళల్లో సీసీటీవీ కెమెరాలను ఆపివేయడం ద్వారా ఆయుధాలను బయటకు దాటించారని విచారణలో తేలింది. దర్యాప్తు బృందాలు పక్కా ఆధారాలతో మాజీ ఆర్మీ ఉద్యోగి సహా అంతర్గత భాగస్వాములను అదుపులోకి తీసుకుని ప్రశ్నించడంతో ఈ భారీ కుట్ర కోణం వెలుగులోకి వచ్చిందని తెలిపారు.మహబూబ్‌నగర్ పరిధిలోని ఒక మాజీ ఆర్మీ ఉద్యోగి నివాసంతో పాటు పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక సోదాల్లో మాయమైన ఆయుధాలను, మందుగుండు సామగ్రిని టాస్క్‌ఫోర్స్ , స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకున్నారని డీజీపీ వెల్లడించారు. 4 ఏకే-47 అసాల్ట్ రైఫిళ్లు, ఇన్సాస్ రైఫిళ్లు, 9ఎంఎం పిస్టళ్లు, నైట్ విజన్ పరికరాలు, 2000కు పైగా లైవ్ బుల్లెట్లతో పాటు మ్యాగజైన్లను భద్రతా దళాలు సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఆయుధాల సేకరణ వెనుక ఏవైనా తీవ్రవాద నెట్‌వర్క్‌లు, గ్యాంగ్‌స్టర్ ముఠాల ప్రమేయం ఉందా అనే కోణంలో ఇంకా లోతైన విచారణ సాగుతోందన్నారు.ఆర్మీ డిపో భద్రతలో చోటుచేసుకున్న సాంకేతిక, పర్యవేక్షణ వైఫల్యాలను డీజీపీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాత్రి వేళల్లో ఆర్మరీ పరిసరాల్లో సీసీ కెమెరాలు ఆఫ్ కావడం, భద్రతా అలారాలు పనిచేయకపోవడం వెనుక లోపలి అధికారుల ప్రమేయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కేవలం వర్షం పడిన రాత్రి తాళాలు పగలగొట్టి బయటి దొంగలు దోచుకెళ్లారనేలా డ్రామా ఆడారని, అయితే ఫోరెన్సిక్, సైంటిఫిక్ ఆధారాల సాయంతో ఆ నాటకాన్ని పోలీసులు పటాపంచలు చేశారని డీజీపీ వివరించారు. ఆయుధాలు సురక్షితంగా రికవరీ కావడంతో నగర పౌరులు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని డీజీపీ భరోసా ఇచ్చారు. ఈ చోరీ ఘటనతో సెక్యూరిటీ నెపంతో మూసివేసిన కెంటోన్మెంట్ రోడ్ల రవాణా పునరుద్ధరణకు, సివిల్ ట్రాఫిక్ ఇబ్బందుల పరిష్కారానికి ఆర్మీ ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నామని చెప్పారు. దేశ భద్రతకే ముప్పుగా మారిన ఈ కేసుకు సంబంధించి బాధ్యులైన ఎంతటివారినైనా వదిలిపెట్టేది లేదని, భారతీయ న్యాయ సంహిత, ఆర్మ్స్ యాక్ట్ కింద కఠిన చట్టపరమైన చర్యలు ఉంటాయని డీజీపీ స్పష్టం చేశారు.

## ఖైరతాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

### - గణేష్ ఉత్సవాల నేపథ్యంలో 13 రోజుల ఆంక్షలు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లో ఖైరతాబాద్ మహా గణపతి దర్శనానికి భక్తులు భారీ సంఖ్యలో తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. నేటి నుంచి 24వ తేదీ వరకు ఖైరతాబాద్, పరిసర ప్రాంతాల్లో పలు ట్రాఫిక్ ఆంక్షలు, దారి మళ్లింపులు అమల్లో ఉండనున్నాయి. ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి రాత్రి వరకు పరిస్థితిని బట్టి వాహనాలను దారి మళ్లించనున్నట్లు పోలీసులు తెలిపారు. వీవీ విగ్రహం వైపు నుంచి వచ్చే వాహనాలను నిరంకారి జంక్షన్ వైపు మళ్లించనున్నారు. పాత పీఎస్ సైఫాబాద్ నుంచి బడా గణేశ్ వైపు వాహనాలకు అనుమతి ఉండదు. రాజ్‌దూత్ లేన్ వద్ద వాహనాలను ఇక్బాల్ మినార్ వైపు మళ్లించనున్నారు. ఇక్బాల్ మినార్ నుంచి ఐమ్యాక్స్ వైపు వెళ్లే వాహనాల రాకపోకలపైనా ఆంక్షలు ఉంటాయి. మింట్ కాంపౌండ్ వద్ద వాహనాలను సెక్రటేరియట్ ఎక్స్ రోడ్డు వైపు మళ్లిస్తారు. నెక్లెస్ రోటరీ నుంచి మింట్ కాంపౌండ్ వైపు వెళ్లే ట్రాఫిక్‌ను నియంత్రించనున్నారు. నెక్లెస్ రోటరీ వద్ద పరిస్థితిని బట్టి వాహనాలను సెక్రటేరియట్ జంక్షన్ లేదా ఖైరతాబాద్ ఫ్లైఓవర్ వైపు మళ్లించనున్నారు.నిరంకారి నుంచి ఖైరతాబాద్ రైల్వే గేట్ వైపు వాహనాలకు అనుమతి ఉండదని పోలీసులు తెలిపారు. ఖైరతాబాద్ పోస్ట్ ఆఫీస్ వద్ద కూడా వాహనాలను పాత పీఎస్ సైఫాబాద్ మీదుగా దారి మళ్లించనున్నారు. ఖైరతాబాద్ మహా గణపతి దర్శనానికి వచ్చే భక్తులతో పాటు సాధారణ వాహనాల రాకపోకల కారణంగా పలు ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.ఖైరతాబాద్, షాదాన్ కాలేజ్, అయోధ్య ప్రాంతాలతో పాటు నిరంకారి, సైఫాబాద్, మింట్ కాంపౌండ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ పెరగనుంది. అలాగే ఎన్టీఆర్ మార్గ్, సెక్రటేరియట్ జంక్షన్, నెక్లెస్ రోటరీ, కేసీపీ జంక్షన్, మాసాబ్ ట్యాంక్ వైపు కూడా ట్రాఫిక్ ప్రభావం ఉండే అవకాశం ఉందని పోలీసులు అంచనా వేస్తున్నారు. ఈ మార్గాల్లో ప్రయాణించే వారు వీలైనంత వరకు ప్రత్యామ్నాయ రూట్లను ఎంచుకోవాలని సూచించారు.మరోవైపు ఖైరతాబాద్ మహా గణపతి దర్శనానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. నెక్లెస్ రోటరీ, ఎన్టీఆర్ గార్డెన్స్ వైపు వచ్చే భక్తులకు రేస్ కోర్స్ రోడ్, ఎన్టీఆర్ ఘాట్ వద్ద పార్కింగ్ సదుపాయం కల్పించారు. ఐమ్యాక్స్ సమీపంలోని హెచ్ఎండీఏ పార్కింగ్ ప్రాంతంలో కూడా వాహనాలను నిలిపే అవకాశం ఉంది. ఐమ్యాక్స్‌కు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలోనూ పార్కింగ్ సదుపాయం కల్పించినట్లు పోలీసులు తెలిపారు. ఖైరతాబాద్ జంక్షన్ వైపు నుంచి వచ్చే భక్తులు విశ్వేశ్వరయ్య భవన్ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు.గణేశ్ ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు, వాహనదారులు ట్రాఫిక్ సిబ్బందికి సహకరించాలని కోరారు. అవసరాన్ని బట్టి ఆంక్షలు, దారి మళ్లింపుల్లో మార్పులు చేసే అవకాశం ఉందని తెలిపారు. ట్రాఫిక్‌కు సంబంధించిన అత్యవసర సహాయం కోసం 9010203626 నంబర్‌ను సంప్రదించాలని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఖైరతాబాద్ వైపు ప్రయాణించే నగరవాసులు ముందుగానే తమ రూట్‌ను ప్లాన్ చేసుకోవడం, వీలైనంత వరకు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవడం మంచిదని పోలీసులు పేర్కొంటున్నారు. మహా గణపతి దర్శనానికి వచ్చే భక్తులు కూడా వ్యక్తిగత వాహనాల కంటే అందుబాటులో ఉన్న ప్రజా రవాణాను వినియోగిస్తే ట్రాఫిక్ రద్దీని కొంతవరకు తగ్గించే అవకాశం ఉంటుంది.

## గంగాధర మైనారిటీ గురుకుల పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానం

**చొప్పదండి** కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మల్లికార్జున్ మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ దమ్మని రాము పాల్గొని వివిధ పాఠశాలలకు సంబంధించిన ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల మరియు కళాశాలకు చెందిన వై విశ్వకర్మ ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నిక చేసి ఘనంగా సన్మానించారు. అనంతరం మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాల ప్రిన్సిపల్ బొజ్జ సురేష్ కుమార్ మాట్లాడుతూ విశ్వకర్మ బెస్ట్ టీచర్ గా అవార్డు అందుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని ఆయన చేసిన సేవలు మరువలేనివి హిందీ ఉపాధ్యాయునిగా పిజిటిగా పనిచేసే గత ఎనిమిది సంవత్సరాల నుండి గురుకులంలో అత్యున్నత విజయం అందిస్తూ సిన్సియారిటీకి మారుపేరుగా నిలిచినటువంటి వై విశ్వకర్మ గారిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని వారు మరిన్ని అవార్డులు అందుకోవాలని రాను రోజుల్లో అనేక మంది విద్యార్థులను భావి భారత పౌరులుగా నిర్మించడంలో తన వంతు పాత్ర పోషించాలని కోరుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వాణిజ్య అడ్డంకుల వేళ భారత్ "వారధి"

### - బ్రిక్స్ వేదికగా ప్రధాని మోదీ




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రపంచవ్యాప్తంగా వ్యాపార నిబంధనలు, సుంకాలు, ఆంక్షలు పెరిగి ఆర్థిక వ్యవస్థ విభజించబడుతున్న తరుణంలో దేశాల మధ్య ఒక 'వ్యూహాత్మక వారధి'లా భారత్ పనిచేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా నిర్వహించిన 'బిజినెస్ ఫోరమ్' నాయకుల సమావేశంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. సరఫరా గొలుసుల బలోపేతం, ఉచిత వాణిజ్య ఒప్పందాలు , బ్రిక్స్ సభ్య దేశాల మధ్య కొత్త వ్యాపార అవకాశాలను సృష్టించడం ద్వారా భారత్ ప్రపంచ వాణిజ్యానికి స్థిరత్వాన్ని అందిస్తోందని ఆయన తెలిపారు.

### ఆర్థిక వారధి నిర్మాణం.. స్వేచ్ఛా వాణిజ్యం

అంతర్జాతీయ వాణిజ్య వాతావరణం సంక్లిష్టంగా మారుతున్నా, భారత్ పారదర్శకతకు పెద్దపీట వేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. "నేడు ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య అడ్డంకులు పెరుగుతుంటే, భారత్ మాత్రం ఆర్థిక వంతెనలను నిర్మిస్తోంది. 2014 నుంచి ఇప్పటివరకు మేము దాదాపు 40 దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్నాం. వ్యాపార ప్రతిబంధకాలను తగ్గించి, కొత్త అవకాశాలను పెంపొందించడమే మా ప్రధాన లక్ష్యం" అని ఆయన అన్నారు.

### బ్రిక్స్ పరిధిలో భారత్ కీలక పాత్ర

ఈ ఏడాది బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను వహిస్తున్న భారత్.. కేవలం ప్రభుత్వాల మధ్య ఒప్పందాలకే పరిమితం కాకుండా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, స్టార్టప్‌లకు విస్తృత మార్కెట్, నిధులు, సాంకేతికతను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రాధాన్యతనిస్తోంది. ఈ దిశగా భారత్ బ్రిక్స్ ఇన్‌క్యుబేటర్ నెట్‌వర్క్, బ్రిక్స్ ఎంఎస్ఎంఈ పోర్టల్, బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్ అనే మూడు కీలక ఇనీషియేటివ్‌లు ప్రారంభించింది. వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్ గ్రిడ్‌ల వంటి కీలక రంగాలలో ఈ వేదికల ద్వారా పెట్టుబడులు, సాంకేతికత, నైపుణ్యాల రాకపోకలను పెంచాలని బ్రిక్స్ పారిశ్రామికవేత్తలను మోదీ కోరారు.

### సరఫరా గొలుసు దెబ్బతినకుండా 'రెసిలియన్స్'

గత కొన్ని ఏళ్లుగా మహమ్మారులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వల్ల గ్లోబల్ సప్లై చైన్‌లు దెబ్బతిన్నాయి. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు భారత్ ప్రాధాన్యత ఇస్తోందని ప్రధాని వెల్లడించారు.

### భారత్ బ్రిక్స్ ప్రధాన థీమ్

'రెసిలియన్స్, ఇన్నోవేషన్, కో-ఆపరేషన్, అండ్ సస్టైనబిలిటీ కోసం నిర్మాణం' అనే థీమ్‌తో సదస్సును నిర్వహిస్తోంది. గడచిన 12 ఏళ్లుగా భారత్ తన ఆర్థిక, వాణిజ్య విధానాలకు ఈ మంత్రాన్నే ప్రాతిపదికగా చేసుకుంది. ప్రపంచంలో అనిశ్చితి ఉన్నప్పటికీ భారత్ స్థిరమైన ప్రగతిని, నమ్మకాన్ని ఇస్తోందని మోదీ పేర్కొన్నారు.


### మౌలిక వసతులు, వ్యూహాత్మక సాంకేతికతలు

భారత ఆర్థిక వ్యూహంలో మౌలిక సదుపాయాల విస్తరణ ప్రధాన స్తంభంగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. రహదారులు, రైల్వేలు, రేవులు, విమానాశ్రయాల వేగవంతమైన విస్తరణ లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గిస్తోందన్నారు. అదే సమయంలో, దేశభద్రత, ఆర్థిక భద్రతకు అత్యంత కీలకమైన వ్యూహాత్మక రంగాలపై భారత్ దృష్టి సారించిందని తెలిపారు. సెమీకండక్టర్లు, క్వాంటమ్ టెక్నాలజీ, కీలక ఖనిజాలు, బయోటెక్నాలజీ అండ్ షిప్‌బిల్డింగ్ ఈ రంగాల విస్తరణ ద్వారా భారత్ కేవలం సరుకులను కొనుగోలు చేసే మార్కెట్‌గా మాత్రమే కాక, ప్రపంచ సరఫరా వ్యవస్థలో ఒక ప్రధాన ఉత్పత్తిదారుగా, సరఫరాదారుగా మారుతుందని ఆయన అన్నారు.

### యూపీఐ డిజిటల్ విప్లవం

భారత డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ముఖ్యంగా యూపీఐ సాంకేతికతను మోదీ సభకు వివరించారు. నేడు ప్రపంచవ్యాప్తంగా జరిగే మొత్తం రియల్ టైమ్ డిజిటల్ లావాదేవీలలో 50% కంటే ఎక్కువ ఒక్క భారతదేశంలోనే ఈ సాంకేతికత ద్వారా జరుగుతున్నాయి. ఉపాధి, వ్యాపారాలలో సామాన్యులను భాగస్వాములను చేస్తూ, లావాదేవీలను వేగవంతం, చవకగా చేయడంతో యూపీఐ మోడల్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు.బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, సౌత్ ఆఫ్రికా మాత్రమే కాకుండా ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ, ఇండోనేషియా చేరికతో కూటమి బలం 11 దేశాలకు చేరింది. ప్రపంచ జనాభాలో 49.5%, ప్రపంచ జీడీపీ లో 40%, ప్రపంచ వాణిజ్యంలో 26% వాటాను ఈ బ్రిక్స్ కూటమి కలిగి ఉంది. న్యూఢిల్లీలో జరిగిన ఈ సమావేశం ద్వారా కేవలం రాయబార సంబంధాలకే కాక, బ్రిక్స్ దేశాల భారీ వినియోగ మార్కెట్లు, శక్తి వనరులు, తయారీ రంగాలు భారత్ అభివృద్ధికి ఎంతో సహకరిస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

## సర్వే కార్యక్రమాన్ని పరిశీలించిన చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి



శ్రీ కాళహస్తి(ప్రశ్న న్యూస్) ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో జరుగుతున్న ఈ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించిన పరిశీలించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు నెల్లూరు అర్బన్ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు డాక్టర్ రెడ్డివారి గురవారెడ్డి ఏర్పేడు మండలం మన్నసముద్రం రెవెన్యూ లోని బండారుపల్లి గ్రామంలో రీ సర్వే కార్యక్రమం సందర్శించి అక్కడ ఉన్నటువంటి బండారుపల్లి మరియు వెంకటాపురం రైతులను కలిసి రిసర్వేని సద్వినియోగం చేసుకోవాలని కోరారు అనంతరం గురువారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఉన్నటువంటి అన్ని సమస్యల్ని పరిష్కరించాలని లక్ష్యముతో పనిచేస్తూ దాంట్లో భాగంగా ఎక్కడెక్కడ రెవెన్యూ సదస్సులను పెట్టి వారి సమస్యలు తెలుసుకోవడం అదేవిధంగా రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి దిగు స్థాయి వరకు ప్రజాదర్బార్ల నిర్వహించి వాటి ద్వారా సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి తో పాటు మాజీ సర్పంచ్ శివశంకర్ రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షుడు సుబ్రమణ్యం యాదవ్ పార్టీ నాయకులు శంకర్ రెడ్డి ధనుంజయులు రెవెన్యూ అధికారులు సర్వేర్లు నాగరాజు వంశీ తదితరులతో పాటు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయండి

## – కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి.** ధాన్యం కినుగోలు ప్రక్రియను ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం వానాకాలం ధాన్యం కొనుగోలుకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై రెవెన్యూ, పౌర సరఫరాలు, సహకార, మార్కెటింగ్, సహకార, వ్యవసాయ, డిఆర్డీఏ, ఎస్ డబ్ల్యూసి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలు, గోదాములు, రైస్ మిల్లులు, రవాణా, గన్నీ బ్యాగులు తదితర అంశాలపై శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యలను కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రారంభానికి ముందే అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి, సమస్యలకు తావులేకుండా కార్యాచరణ రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన స్టోరేజ్ స్థలాన్ని ముందుగానే సిద్ధం చేయాలిధాన్యం సేకరణ అనంతరం నిల్వ చేసేందుకు అవసరమైన స్టోరేజ్ స్పేస్‌ను ముందుగానే గుర్తించి సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని గోదాములు, రైస్ మిల్లుల సామర్థ్యాన్ని పరిశీలించి గతంలో ఎదురైన సమస్యలను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. సేకరించిన ధాన్యం నిల్వలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. రవాణా వాహనాలు అందుబాటులో ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులు, గోదాములకు ధాన్యాన్ని సకాలంలో తరలించేందుకు అవసరమైన సంఖ్యలో లారీలు, రవాణా వాహనాలను ముందుగానే సమకూర్చుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రవాణా ప్రక్రియలో జాప్యం కారణంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని రవాణా వాహనాలను నిబంధనల ప్రకారం టెండర్ ప్రక్రియలోకి తీసుకురావడంతో పాటు, వాహనాల ఫిట్‌నెస్‌ను ముందుగానే పరిశీలించి, జిపిఎస్ ఏర్పాటుతో సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం ప్యాకింగ్‌కు అవసరమైన గన్నీ బ్యాగుల లభ్యతపై ముందస్తు అంచనాలు రూపొందించి, మిల్లులు, సంబంధిత ఏజెన్సీలతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన గన్నీ బ్యాగుల సంఖ్యకు సంబంధించి రీకన్సిలేషన్ ప్రక్రియను పూర్తి చేసి, సేకరణ ప్రారంభమయ్యే నాటికి తగినంత నిల్వ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నెలాఖరులోగా అన్ని కొనుగోలు కేంద్రాలను మ్యాపింగ్ చేయాలిజిల్లాలో ఏర్పాటు చేయనున్న అన్ని ప్రాథమిక ధాన్యం కొనుగోలు కేంద్రాలను యాప్ ద్వారా ఈ నెలాఖరులోగా మ్యాపింగ్ చేసి, అవసరమైన సాంకేతిక ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రం రైతులకు సౌకర్యవంతంగా ఉండేలా అవసరమైన మౌలిక వసతులను ముందుగానే పరిశీలించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం దిగుబడి, ప్రభుత్వ సేకరణకు వచ్చే ధాన్యం పరిమాణంపై సమగ్రంగా పరిశీలన చేసి స్పష్టమైన నివేదిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ శాఖ అంచనా వేసిన మొత్తం ధాన్యం ఉత్పత్తి, ప్రభుత్వ సేకరణకు లక్ష్యంగా నిర్ణయించిన పరిమాణం మధ్య స్పష్టత ఉండేలా రీకన్సిలేషన్ నివేదికను సిద్ధం చేయాలని సూచించారు. ఈ వివరాల ఆధారంగా కొనుగోలు కేంద్రాలు, గన్నీ బ్యాగులు, రవాణా వాహనాలు, నిల్వ సామర్థ్యం తదితర అంశాలపై ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యంత్రాంగం ప్రధాన బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన సమాచారం అందుబాటులో ఉంచడంతో పాటు,



ధాన్యం సేకరణలో పారదర్శకత పాటించాలని ఆదేశించారు. రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి, కొనుగోలు కేంద్రాల వద్ద అనవసర నిరీక్షణకు తావులేకుండా వేగవంతమైన కొనుగోలు, రవాణా, నిల్వ ప్రక్రియను అమలు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, ధాన్యం సేకరణకు సంబంధించిన ప్రతి అంశాన్ని ముందుగానే పూర్తి స్థాయిలో సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల డిఎం రాములు, సహకార అధికారి వాల్య నాయక్, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, డబ్ల్యూసి ఆర్ ఎం దీపిక, అదనపు డిఆర్డీఏ చౌహాన్, ఏఎంవిఐ సుందర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు



**కొలిమిగుండ్ల** కొలిమిగుండ్ల మండలంలోని మిర్జాపురం గ్రామంలో ఈనెల 4న ప్రారంభమైన కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంతం, ప్రబోధా సేవా సమితి సభ్యులు మహమ్మద్ హుస్సేన్ నాయుడు, పోరెడ్డి రామకృష్ణారెడ్డి బాలు భూపాల్ తదితరుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ పరమాత్ముడి పల్లకి ఉత్సవాన్ని సాంస్కృతిక కార్యక్రమాల నడుమ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిఐ రమేష్ బాబు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులు పోరెడ్డి చిన్నపురెడ్డి, బీగాల వెంకటసుబ్బయ్య, నాయుడు బ్రదర్స్, రామచంద్రుడు శ్రీరాములు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు

# ప్రతి రైతు ఈకేవైసీను త్వరగా పూర్తి చేసుకోవాలి

## – ఏవో సురేష్ బాబు



**తుగ్గలి:** పంట వేసిన ప్రతి ఒక్క రైతు ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. శుక్రవారం రోజున మండల పరిధిలోని గల శభాష్ పురం గ్రామంలోని గల రైతు సేవ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి, రైతుల ఈకేవైసి ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ఆలస్యం చేయకుండా తమ పరిధిలోని గల రైతు సేవ కేంద్రానికి వెళ్లి గాని, తమ మొబైల్ ఓటిపి ల ద్వారా గాని ఈకేవైసీను పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. ఈ కేవైసీ ను పూర్తి చేసిన రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాల వర్తిస్తాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు ఆదినారాయణ, మోహన్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, రైతులు తదితరులు పాల్గొన్నారు

# రామగుండంలో భారీ పరిశ్రమ ఏర్పాటు చేయాలి

## – అసెంబ్లీలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి



**గోదావరిఖని** ఈరోజు అసెంబ్లీలో రామగుండం నియోజకవర్గ అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతిపై రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడారు. పెద్దపల్లి జిల్లాలో ఐటీ సెంటర్ ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని స్వాగతిస్తూ, అందుకు కృషి చేస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ఐటీ సెంటర్ల ఏర్పాటు కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అభినందిస్తున్నానని అన్నారు. రామగుండం ప్రాంతానికి ఉన్న అపారమైన వనరులను దృష్టిలో ఉంచుకుని ఇక్కడ భారీ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కోరారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జెన్‌కోకు సంబంధించిన భూములతో పాటు రైతులకు సంబంధించిన భూములను కలుపుకుని సుమారు 1,800 ఎకరాల భూమిని సేకరించినప్పటికీ, అక్కడ పరిశ్రమ ఏర్పాటు కాలేదని ఆయన పేర్కొన్నారు. రామగుండం ప్రాంతంలో ఎల్లంపల్లి నీరు, విద్యుత్, ఎన్‌టీపీసీ, బొగ్గు వంటి వనరులు అందుబాటులో ఉన్నాయని, ఇలాంటి అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంతంలో ఉండటం రామగుండం ప్రత్యేకత అని ఎమ్మెల్యే తెలిపారు. అందువల్ల రామగుండంలో పెద్ద పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా రామగుండంలో 1800 మెగావాట్ల పవర్ ప్లాంట్‌ను త్వరగా ఏర్పాటు చేయాలని అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు. గతంలో రామగుండం ప్రాంతం "మాంచెస్టర్ ఆఫ్ ఇండియా"గా పేరుగాంచిన పారిశ్రామిక ప్రాంతమని, తిరిగి రామగుండాన్ని పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసి పూర్వ వైభవాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు.

# సెప్టెంబర్ 17తెలంగాణ విమోచన దినోత్సవంను అధికారికంగా నిర్వహించాలి

**కరీంనగర్** తెలంగాణ ప్రజలకు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కల్పించేందుకు సాగిన చారిత్రక పోరాటం, తెలంగాణకు అసలైన స్వాతంత్రం లభించిన సెప్టెంబర్ 17 ను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించే పరిస్థితుల్లో లేదని, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాల్సిన కాంగ్రెస్ సర్కార్ , ప్రజా పాలన దినోత్సవం పేరిట రాజకీయాలు చేయడం మానుకొని, అధికారికంగా విమోచన దినోత్సవం నిర్వహించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మాన కొండూరు మండల కేంద్రంలో జరిగిన నియోజకవర్గస్థాయి మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి పై వ్యాఖ్యలు చేశారు. భారతదేశ సమైక్యత కోసం ఉక్కు సంకల్పంతో కృషి చేసిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో చేపట్టిన చర్యల ఫలితంగా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని గుర్తు చేశారు. తెలంగాణ విముక్తి కోసం రజాకార్ల దౌర్జన్యాలకు ఎదురొడ్డి, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన వేలాది మంది వీరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావు తదితరుల నాయకత్వంలో పోరాడిన కార్యకర్తలు, గ్రామీణ ప్రాంతాల్లో నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన సామాన్య ప్రజలు తెలంగాణ విమోచన చరిత్రలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. మహనీయుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, సెప్టెంబర్ 17ను 'ప్రజా పాలన దినోత్సవం' కాకుండా అధికారికంగా 'తెలంగాణ విమోచన దినోత్సవం'గా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన చరిత్రను మరుగునపరిచే ప్రయత్నాలను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని, ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, మానకొండూరు మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, సెన్సార్ ఫిలిం బోర్డ్ మెంబర్ రాపాక ప్రవీణ్, జిల్లా నాయకులు అప్పని తిరుపతి, బొగ్గుల రమేష్, బూట్ల శ్రీనివాస్, దూలం కిరణ్ గౌడ్, మియాపురం లక్ష్మణచారి, కత్తి ప్రభాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి భాషబోయిన ప్రదీప్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు మీసా రమణయ్య, తిమ్మాపూర్ బీజేవైఎం మండల అధ్యక్షులు అరుణ్, బీజేవైఎం నాయకులు మర్రి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**సిద్దిపేట** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తులందరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ పిలుపునిచ్చారు. ఉత్సవాల నిర్వహణలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల మార్గదర్శకాలను పాటించాలని స్పష్టం చేశారు. వినాయక మండపాలను ఏర్పాటు చేయాలనుకునే నిర్వాహకులు ముందుగా తెలంగాణ పోలీస్ పోర్టల్ ద్వారా ముందస్తు సమాచారం అందించి, సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఇంటిమేషన్ ఫారంలను సబ్మిట్ చేయాలి. పోలీస్ కమిషనర్ వెల్లడించిన కీలక మార్గదర్శకాలు: రహదారులు, కాలిబాటలు మరియు ప్రజలు, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించే ప్రదేశాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ మండపాలను ఏర్పాటు చేయరాదు. ప్రతి మండపం వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలి.

విద్యుత్ శాఖ అధికారుల నుంచి ముందస్తు అనుమతి పొందాలి. షార్ట్ సర్క్యూట్ మరియు అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. డిజెలు మరియు అధిక శబ్దంతో కూడిన లౌడ్ స్పీకర్లకు అనుమతి లేదు. ఇతర మతాల వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం, వివాదాస్పద పాటలు ప్రసారం చేయకూడదు అని సూచించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాల నిమజ్జనానికే ప్రాధాన్యత ఇవ్వాలి అని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దు. నిర్ధారణ లేని సందేశాలు, వీడియోలను ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దు. మండపం బాధ్యతలు చూసుకోవడానికి ఎల్లవేళలా ప్రత్యేక వాలంటీర్లు అందుబాటులో ఉండాలి, అలాగే వారి వివరాలను స్థానిక పోలీసు స్టేషన్‌లో తప్పనిసరిగా అందజేయాలి. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే డయల్112 నంబరుకు లేదా సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సీపీ కోరారు.

# వినాయక ఉత్సవాలు, నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

## – జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి** వినాయక చవితి ఉత్సవాలు, శోభాయాత్ర, విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం సంబంధిత శాఖల అధికారులతో నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాళేశ్వరం, ఘన్‌పూర్ చెరువుల వద్ద నిమజ్జనానికి అవసరమైన క్రేన్లు, లైటింగ్, జనరేటర్లు, నైపుణ్యం కలిగిన ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. కాళేశ్వరంలో 500కు పైగా విగ్రహాల నిమజ్జనం 2 రోజుల పాటు కొనసాగే అవకాశం ఉన్నందున మూడు భారీ క్రేన్లు, నిరంతర లైటింగ్ టవర్లు, జనరేటర్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. శోభాయాత్ర సాగే ప్రధాన రహదారులపై గుంతలను వెంటనే పూడ్చి రహదారులను సురక్షితంగా తీర్చిదిద్దాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. 10 అడుగులకు మించి ఎత్తున్న విగ్రహాలను తరలించే సమయంలో విద్యుత్ తీగల వల్ల ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖకు సూచించారు. గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా, కనెక్షన్ల క్రమబద్ధీకరణ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, మండపాల వద్ద 24 గంటల పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మండపాల నిర్వాహకుల వివరాలను ప్రోఫార్మాలో నమోదు చేయించడంతో పాటు ప్రతి మండపం వద్ద సైబర్ నేరాలపై అవగాహన పోస్టర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జనం రోజున వైన్‌షాపులు, బార్లు, కల్లు దుకాణాలు మూసివేసేలా ఎక్సైజ్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులకు సూచించారు. నిరంతర బ్లీచింగ్, తగిన లైటింగ్, మైక్ సిస్టమ్, తాత్కాలిక వేదికలు తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎఎస్పీ నరేష్ కుమార్, డిఆర్వో వసంత కుమారి, ఆర్డీఓ హరికృష్ణ, సింగరేణి జిఎం రాజేశ్వర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, డివిజనల్ పంచాయతి అధికారి మల్లికార్జున రెడ్డి, ఇరిగేషన్, విద్యుత్తు, ఆర్ అండ్ బి, ఎక్సైజ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో ఘనంగా పోలాల పండుగ వేడుకలు

## – పల్లె సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన వేడుకలు



**తాండూర్:** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని ఎస్సీ నేతకాని వాడలో పోలాల పండుగ వేడుకలను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాడలో పండుగ సందడి నెలకొంది. నేతకాని కులస్తులు కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. పోలాల పండుగలో భాగంగా మట్టితో ఎద్దుల ప్రతిమలను తయారు చేసి వాటిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం మట్టి ఎద్దుల ప్రతిమలకు సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలు చాటుకున్నారు. పూజల అనంతరం మహిళలు, పెద్దలు, యువత, చిన్నారులు కలిసి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. పూజించిన మట్టి ఎద్దుల ప్రతిమలను అనంతరం చెరువులో నిమజ్జనం చేయడం పోలాల పండుగలో ప్రధానమైన సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా గ్రామస్థులు సంప్రదాయాలను పాటిస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రైతుల జీవనంలో ఎద్దుల పాత్రను గుర్తుచేసే ఈ పండుగ, పశువుల పట్ల మనిషికి ఉన్న అనుబంధం, గౌరవాన్ని చాటిచెబుతుంది. వ్యవసాయ జీవనంతో ముడిపడిన పల్లె సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలను తరతరాలకు అందించే వారసత్వ వేడుకగా పోలాల పండుగ నిలుస్తోంది. పూర్వీకుల నుంచి వస్తున్న ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ కొత్తపల్లి నేతకాని వాడ ప్రజలు ప్రతిఏటా పోలాల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారు. పల్లె సంస్కృతిని కాపాడుతూ, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలనే సందేశాన్ని ఈ వేడుక చాటిచెప్పింది.

# తెలంగాణ సాయుధ పోరాట విశిష్టతను గ్రామ గ్రామాన వెల్లడించాలి

## – సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి




అణచివేత, దోపిడీ, విట్టి చాకిరి విముక్తి నుండి ఆంధ్ర మహాసభ స్ఫూర్తితో అగ్ని జ్వాలల సాగిన తెలంగాణ సాయుధ రైతంగ పోరాట విశిష్టతను గ్రామ, గ్రామాన తెలియపరచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతిలో అన్నారు. స్థానిక మంగపతి రావు భవనంలో గడ్డిపాటి రాజారావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ని బాంచెన్ దొర... నీ కాల్మోక్తా అంటూ దొరలు, భూస్వాములకు ఊడిగం చేసిన తెలంగాణ పేదోడిని ఆత్మగౌరవంతో నిలబెట్టి, బంధుకు చేత పట్టించి, నిరంకుశ పాలకులైన జాగిరిదారులు, దేశముఖ్, పటేల్, పట్వారిలు, రజకార్లను గ్రామాల నుండి పట్టణాలకు పరుగులేత్తినీచిన మహత్తర పోరాటం తెలంగాణ సాయుధ పోరాటం అని అన్నారు. ఈ మహత్తర పోరాటాన్ని వక్రీకరించడానికి నేడు బిజెపి ప్రయత్నిస్తుందని, ఇది ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందువులు చేసిన పోరాటం అని వక్రీకరిస్తూ తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తుందని అన్నారు. మండల కమిటి సభ్యులు ఉన్నారు

# ఐదు రోజుల పని దినాల కోసం బ్యాంకు ఉద్యోగుల సమరభేరి

## డీసీసీబీ వద్ద ఏఐబీఎఫ్, యూఎఫ్‌బీఎఫ్ ఆధ్వర్యంలో భారీ ధర్నా



గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ )బ్యాంకింగ్ రంగంలో ఐదు రోజుల పని దినాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బ్యాంకు ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని డీసీసీబీ బ్యాంకు వద్ద ఏఐబీఎఫ్, యూఎఫ్‌బీఎఫ్ యూనియన్ల ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ బాధ్యులు శ్రీకాంత్ రెడ్డి, సౌభాగ్య మాట్లాడుతూ.. ప్రస్తుతం బ్యాంకింగ్ రంగంలో డిజిటల్ బ్యాంకింగ్, యూపీఐ, ఏటీఎం తదితర ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో అమలవుతున్న విధంగా బ్యాంకింగ్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా ఐదు రోజుల పని దినాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐదు రోజుల పని దినాల కోసం రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, నాగరాజు, సయ్యద్ యూసుఫ్, నరసింహారెడ్డి, సౌభాగ్య, నిత్య, అశ్విని, భార్గవి తదితరులతో పాటు నియోజకవర్గంలోని వివిధ డీసీసీబీ బ్యాంకుల ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇద్దరు యువతులను మోసం చేసిన కానిస్టేబుల్ అరెస్ట్

**హైదరాబాద్ :** ఇద్దరు యువతులును మోసం చేసిన ఓ కానిస్టేబుల్‌ను ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేశారు. పదేళ్లుగా ప్రేమించిన ఓ అమ్మాయిని పెళ్లి చేసుకుంటానని మోసం చేసి.. ఆపై మరో యువతిని పెళ్లి చేసుకున్నాడు. దీంతో అటు ప్రియురాలు, ఇటు భార్య ఇద్దరూ కలిసి కానిస్టేబుల్‌పై ఫిర్యాదు చేశారు.ఖమ్మం జిల్లాకు చెందిన అరుణ్ కుమార్ సీఐడీ విభాగంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. తన క్లాస్‌మేట్‌తో పదేళ్లుగా ప్రేమ వ్యవహారం కొనసాగిస్తున్నాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి మోసం చేసి.. ఆపై ముఖం చాటేశాడు. ప్రేమించిన యువతికి తెలియకుండా జులైలో మరో యువతిని వివాహం చేసుకున్నాడు. అనుమానం వచ్చిన ప్రేమికురాలు ఆరా తీయగా పెళ్లి విషయం బయటపడింది. మోసపోయాయని గ్రహించిన బాధితురాలు ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో అరుణ్‌కుమార్‌పై ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన ఉప్పల్ పోలీసులు.. నిందితుడిని అరెస్ట్ చేశారు. అరుణ్‌కుమార్ అరెస్ట్ విషయం తెలుసుకున్న అతని భార్య ఖమ్మంలో అతనిపై ఫిర్యాదు చేసింది. దీంతో ఖమ్మం పోలీసులు కానిస్టేబుల్‌పై మరో కేసును నమోదు చేశారు..


# రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

**- నారాయణరావుపేట సబ్‌స్టేషన్ ఎదుట రైతుల ధర్నా**



**సిద్దిపేట** వ్యవసాయానికి నిరంతరాయంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ నారాయణరావుపేట మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు.వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటం, నాణ్యమైన విద్యుత్ అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడం వల్ల పంటలకు నీరందించడంలో ఇబ్బందులు ఏర్పడి, పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు.ఈ సందర్భంగా రైతులు రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి. వ్యవసాయానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలి అంటూ నినాదాలు చేశారు. విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం రైతుల ప్రతినిధులు నారాయణరావుపేట విద్యుత్ శాఖ ఏఈ గారిని కలిసి తమ సమస్యలను వివరించి, 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ మెమొరండం సమర్పించారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, విద్యుత్ సరఫరా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు.రైతులకు ఇబ్బందులు కలగకుండా వ్యవసాయానికి అవసరమైన మేరకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించాలని, సమస్యను వెంటనే పరిష్కరించకపోతే రైతుల తరఫున మరింత పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రైతులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, రైతు నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు శుభవార్త




**హైదరాబాద్** తెలంగాణ పంచాయతీలకు వచ్చే ఆదాయాన్ని ట్రెజరీలో కాకుండా వాటి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసుకొనే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించింది.ఈ మేరకు పంచాయతీరాజ్ చట్టం-2018 సవరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించింది.ఇకపై గ్రామసభ తీర్మానంతో నిధులను వాడుకోవచ్చు. ప్రస్తుతం ట్రెజరీలో జమ చేశాక వాటిని డ్రా చేయడానికి అనేక ఇబ్బందులొస్తున్నాయి. పంచాయతీలకు వచ్చే ఆదాయం గ్రామాల అభివృద్ధికే ఉపయోగపడాలని మంత్రి సీతక్క చెప్పారు.

# ఐదు రోజుల బ్యాంకింగ్ విధానం అమలు చేయాలి

**- బ్యాంకు ఉద్యోగులు దేశవ్యాప్తంగా సమ్మె**

**హైదరాబాద్:** ఐదు రోజుల బ్యాంకింగ్ విధానం అమలులో జాప్యాన్ని నిరసిస్తూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) పిలుపు మేరకు బ్యాంకు ఉద్యోగులు దేశవ్యాప్తంగా సమ్మె చేపట్టారు. ఇందులో భాగంగా కోఠిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయం వద్ద ఉద్యోగులు నిరసన తెలిపారు. యూఎఫ్‌బీయూ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కె. ఆంజనేయ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3,500 మంది ఉద్యోగులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ.. ఐదు రోజుల బ్యాంకింగ్ విధానాన్ని అమలు చేయడంతో పాటు బ్యాంకింగ్ రంగంలోని ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిబ్బంది కొరతతో ఉద్యోగులపై పనిభారం పెరుగుతోందని, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను బలోపేతం చేయాలని, ప్రైవేటీకరణ ప్రయత్నాలను నిలిపివేయాలని కోరారు. పనితీరు ఆధారిత ప్రోత్సాహక విధానం (పీఎల్ఐ)పై ఉద్యోగ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఇలాంటి విధానాలు ఉద్యోగుల మధ్య విభజనకు దారితీసే అవకాశం ఉందని పేర్కొన్నాయి. ఉద్యోగులు, అధికారుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం, బ్యాంకు యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని కోరారు.బ్యాంకింగ్ రంగ సమస్యలపై చర్చించేందుకు ఈ నెల 28, 29, 30 తేదీల్లో దేశవ్యాప్తంగా ఉద్యోగులు, అధికారులు సమావేశాలు నిర్వహించనున్నట్లు యూఎఫ్‌బీయూ ప్రకటించింది. సమస్యలు పరిష్కారం కాకపోతే తదుపరి దశలో ఆందోళనలను ఉధృతం చేస్తామని తెలిపింది. కార్యక్రమంలో ఏఐబీఈఏ రాంబాబు, ఎన్‌సీబీఈ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, శాండిల్య, వెంకటరామయ్య తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు

# ఫేక్ హాల్‌మార్క్‌తో బంగారం దందా.. షాపులపై అధికారుల కొరడా

**- తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘనలు.. దుకాణాల సీజ్...!**

**భద్రాద్రి కొత్తగూడెం** భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో బంగారం వ్యాపారంలో అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలపై అధికారులు కొరడా ఝళిపించారు. ఫేక్ హాల్‌మార్క్ ముద్రలు వినియోగిస్తూ బంగారం నాణ్యత విషయంలో వినియోగదారులను మోసం చేస్తున్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు పలు బంగారు దుకాణాల్లో తనిఖీలు చేపట్టినట్లు సమాచారం.తనిఖీల సందర్భంగా హాల్‌మార్క్ నిబంధనలు, బంగారం నాణ్యత, ధ్రువీకరణ పత్రాలు తదితర అంశాలను అధికారులు పరిశీలించినట్లు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు గుర్తించిన కొన్ని దుకాణాలను సీజ్ చేసినట్లు సమాచారం. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన వినియోగదారులకు హాల్‌మార్క్, బంగారం స్వచ్ఛతపై పూర్తి అవగాహన లేకపోవడాన్ని కొందరు వ్యాపారులు తమకు అనుకూలంగా ఉపయోగించుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలైన హాల్‌మార్క్ పేరుతో నకిలీ ముద్రలు వినియోగించి తక్కువ నాణ్యత కలిగిన బంగారాన్ని విక్రయిస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.బంగారం కొనుగోలు చేసే సమయంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, హాల్‌మార్క్ వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలని అధికారులు సూచిస్తున్నారు. అదే సమయంలో నకిలీ హాల్‌మార్క్‌ల వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి, అక్రమాలకు పాల్పడినట్లు నిర్ధారణ అయితే సంబంధిత వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ఏజెన్సీ ప్రాంతంలో ఇలాంటి తనిఖీలను నిరంతరం కొనసాగించి, గిరిజన వినియోగదారుల ప్రయోజనాలను కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఆచలాపూర్‌లో ఘనంగా బడగ పండుగ




**తాండూర్:** తాండూర్ మండలంలోని ఆచలాపూర్ కొమ్ముగూడెం గ్రామంలో నేతకాని కులస్తుల ఆధ్వర్యంలో బడగ పండుగను శుక్రవారం సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పొలాల అమావాస్య పండుగకు కొనసాగింపుగా నిర్వహించే ఈ వేడుకల్లో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకున్నారు.పొలాల అమావాస్య రోజున నేతకాని కులస్తులు ఉపవాస దీక్షలు చేపట్టి, సంప్రదాయ పిండి వంటలు తయారు చేశారు. పెద్దలకు కొత్త బట్టలు పెట్టి గౌరవించారు. అనంతరం బంకమట్టితో ఎడ్ల ప్రతిమలను తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు. ఈ విధంగా ఉపవాస దీక్షలను భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు.అనంతరం పొలాల అమావాస్య రోజున తయారు చేసిన మట్టి ఎడ్లను గంపల్లో ఉంచి బడగ పండుగ రోజున ప్రత్యేకంగా అలంకరించారు. కొత్త బట్టలు ధరించి, పిండి వంటలను వెంట తీసుకుని చిన్నా పెద్దా అనే తేడా లేకుండా గ్రామస్థులంతా ఒక్కటై డప్పుచప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ మట్టి ఎడ్లతో ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం స్థానిక చెరువుల్లో మట్టి ఎడ్లను నిమజ్జనం చేసి పండుగను ఆనందంగా ముగించారు.బడగ పండుగ నేతకాని కులస్తులకు అత్యంత ముఖ్యమైన పండుగ అని గ్రామస్థులు తెలిపారు. ఏ ప్రాంతంలో నివసిస్తున్నప్పటికీ ప్రతి సంవత్సరం తమ సొంత గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు.కుటుంబ సభ్యులంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ గ్రామదేవతలను భక్తిశ్రద్ధలతో పూజిస్తామని తెలిపారు. ముందుగా పొలాల అమావాస్యను ఉపవాస దీక్షలతో నిర్వహించి, మరుసటి రోజు బడగ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం తమ పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారమని గ్రామస్థులు పేర్కొన్నారు. పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణంతో పాటు ఉత్సాహభరితమైన సందడి నెలకొంది.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలు




**కరీంనగర్** కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల తయారీ, పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. "మట్టి విగ్రహంపర్యావరణానికి మేలు, భవిష్యత్ తరాలకు భద్రత" అనే సందేశంతో విద్యార్థులు స్వయంగా విగ్రహాలను తయారు చేసి ప్రజలకు పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కలువకుంట్ల రామకృష్ణ విగ్రహాలను పరిశీలించి వాలంటీర్లను అభినందించారు. పీఓపీ విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా నీటి కాలుష్యాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్స్ నితిన్ పాఠక్, టి. రాజయ్య, ఐక్యూఏసీ సమన్వయకర్త డా. హర్జోత్ కౌర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు అర్జున్, ఎలిజబెత్ రాణి, తిరుపతి, రాజేందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఉన్నత ప్రమాణాలతో ఉత్తమ బోధన అందించడమే ప్రభుత్వ ధ్యేయం

**- విద్యార్థులు సంకల్ప బలంతో ముందుకు సాగిపోవాలి**

**- రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి**

**గోదావరిఖని** గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థుల కొరకు సీనియర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన స్వాగత (ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్) కార్యక్రమానికి రామగుండం నగర ప్రథమ పౌరులైన మేయర్ మహంకాళి స్వామి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సంకల్ప బలం తో చదువుకుంటూ రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి మరియు అంతర్జాతీయ స్థాయి విద్యార్థులతో పోటీ పడాలని మేయర్ మహంకాళి స్వామి అభిలషించారు. భావి భారత పౌరులైన విద్యార్థుల భవిష్యత్ కోసం పని చెయ్యాలనే సంకల్పంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. కాబట్టి దేశ భవిష్యత్ తరగతి గదిలోనే తీర్చబడాలనే ఆశయంతోనే అధ్యాపకులు, నాయకులు అహర్నిశలు కష్టపడుతున్నారని చెప్పారు. విశ్వవిద్యాల స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థుల విజయాలను, ప్రతిభను నగర పౌరులకు తెలిసే విధంగా నగర కూడలి దగ్గర ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం తదుపరి జాతీయ స్థాయిలో ఉత్తమ కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి బంగారు పతకం పొందిన, ఫైనలియర్ బి. కాం విద్యార్థిని మరియు ఎన్. సీ. సీ క్యాడెట్ అయిన అక్షయను శాలువాతో సత్కరించి సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ఆచార్య జై కిషన్ ఓఝా మాట్లాడుతూ – మన స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ చొరవతోనే మూడు జాబ్ ఓరియెంటెడ్ కోర్సులు కాలేజీ కి మంజూరు అయ్యి పూర్తి స్థాయిలో నడపబడుతున్నాయన్నారు. కళాశాల అభివృద్ధిలో స్థానిక నాయకులు గొప్ప చొరవతో పాలుపంచుకుంటున్నారని అన్నారు. మన రామగుండం మేయర్ మహంకాళి స్వామి ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి కావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు విజయ్ , 47 వ డివిజన్ కార్పొరేటర్ సాంబ మూర్తి , 59 వ డివిజన్ కార్పొరేటర్ తిరుపతి గౌడ్ , 2వ. డివిజన్ కార్పొరేటర్ వెంగళ బాపు , వైస్ ప్రిన్సిపల్ ఏ సాంబశివ రావు, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా జీ సుబ్బారావు , పీ. సవిత ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని ఘనంగా నిర్వహించారు

# కోతుల బెడద - వెంటనే చర్యలు తీసుకోవాలి

**- సర్పంచ్‌కు మహిళల వినతి**



**కమాన్ పూర్** రామగిరి మండలం కల్వచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని 9 మరియు 10వ వార్డులలో గత కొన్ని నెలలుగా కోతుల బెడద తీవ్రంగా ఉందని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయా వార్డులకు చెందిన మహిళలు ఈరోజు గ్రామ సర్పంచ్ శ్రీమతి రేండ్ల శారద కుమారస్వామి గారికి వినతిపత్రం అందజేశారు. ఉదయం, మధ్యాహ్నం వేళల్లో కోతులు గుంపులుగా ఇళ్లలోకి, వంట గదుల్లోకి వచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వారు తమ వినతిపత్రంలో పేర్కొన్నారు. దీంతో చిన్నపిల్లలు, మహిళలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారని, పిల్లలు పాఠశాలకు వెళ్లడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున వెంటనే స్పందించి సంబంధిత అటవీ శాఖ అధికారులతో మాట్లాడి కోతులను పట్టించి వేరే ప్రాంతానికి తరలించాలని, తమకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. లేని పక్షంలో వార్డు ప్రజలందరితో కలిసి నిరసనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 9, 10 వార్డు సభ్యులు రేండ్ల కుమారస్వామి, చిందం కవితలతో పాటు మహిళలు కె. రమాదేవి, సిహెచ్. రమాదేవి, సిహెచ్. శిరీష, ఎన్. రాజేశ్వరి, డి. సాత్విక, బి. సమత, సిహెచ్. రాణి తదితరులు 18 మంది పాల్గొని సంతకాలు చేశారు.

# దళితులపై దాడులను అరికట్టాలి

**పెద్దపల్లి** దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, బాధితులు ఫిర్యాదు చేసిన వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని పెద్దకల్వలో ప్లాట్ కొనుగోలు చేసేందుకు వెళ్లిన తనను కులం పేరుతో దూషించి, చంపుతామని చెలుకల శ్రీనివాస్, ఐలయ్య, మనోజ్ బెదిరించారని బాధితుడు కుక్క కనకరాజు ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వి షయం తెలుసుకున్న ఐక్యవేదిక నాయకులు బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టర్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాధితుడి ఫిర్యాదుపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. బా ధితుడికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగి స్తామని, సమస్యను పరిష్కరించ కపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని పోలీసు యంత్రాం గాన్ని హెచ్చరించారు.కార్యక్రమంలో కుక్క శ్రావణ్ కుమార్, కుక్క అశోక్, బొంకూరి నరేందర్, మామిడిపల్లి బాపయ్య, నంబయ్య, సతీష్, రామిళ్ల శారద, కల్లపెల్లి అశోక్, మోదుంపెల్లి శ్రావణ్, నూనె వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి.

**రాయిచోటి,** అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ ఆదేశాల మేరకు, డీఎస్పీ కృష్ణమోహన్ పర్యవేక్షణలో, రాయచోటి అర్బన్ సీఐ వెంకట చలపతి ఆధ్వర్యంలో రాయచోటి?సుండుపల్లి రోడ్డులోని సిబ్యాల మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి అర్బన్ ఎస్సై అబ్దుల్ జహీర్ విద్యార్థిని, విద్యార్థులకు పలు అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై అబ్దుల్ జహీర్ మాట్లాడుతూ,తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తున్నారని, వారి కష్టాన్ని గుర్తించి విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థులు చెడు స్నేహాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై పూర్తి దృష్టి సారించాలని అన్నారు.ముఖ్యంగా డ్రగ్స్, మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సై సూచించారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే విద్యార్థుల ఆరోగ్యం, చదువు, భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటాయని తెలిపారు.ఎవరైనా డ్రగ్స్ వినియోగానికి ప్రోత్సహించినా, విక్రయించినా లేదా సరఫరా చేసినా వారి గురించి వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ వంటి ప్రమాదకరమైన వ్యసనాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులకు సూచించారు.అదేవిధంగా పోక్సో చట్టాలు, ట్రాఫిక్ రూల్స్, బాల్య వివాహాలు, గుడ్ టచ్?బ్యాడ్ టచ్, పాఠశాల డ్రెస్ కోడ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులను ఎవరైనా ఆకతాయిలు ఇబ్బందులకు గురిచేసినా, వేధింపులకు పాల్పడినా భయపడకుండా వెంటనే పాఠశాల ప్రిన్సిపాల్‌కు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు.

# అహోబిలంలోరూ.25 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమా శంకుస్థాపన



**ఆళ్లగడ్డ** ఆళ్లగడ్డ మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం అభివృద్ధికి కేంద్రం నుంచి రూ.25 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. శుక్రవారం అహోబిలం క్షేత్రాన్ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సందర్శించి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అహోబిలం లో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం అన్నారు.అహోబిలం పుణ్యక్షేత్రాన్ని దృష్టిలో ఉంచుకొని ఎగువ,దిగువ క్షేత్రాలను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.25 కోట్ల నిధులను మంజూరు చేసిందని ప్రభుత్వం వెల్లడించింది. దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల నుంచి వచ్చే భక్తులకు పరిశుభ్రంగా, సుందరంగా, అన్ని సౌకర్యాలతో ఉండేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వివరించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అహోబిలం పుణ్యక్షేత్రాన్ని రాజకీయ అవసరాలకు మాత్రమే ఉపయోగించుకున్నారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అహోబిలం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి పనులు చేస్తున్నారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.కేంద్రం మంజూరు చేసిన రూ.25 కోట్లను ఎగువ, దిగువ అహోబిలం క్షేత్రాల్లో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులకు కేటాయించినట్లు తెలిపారు. అటవీ శాఖ నుంచి వచ్చిన కొన్ని అభ్యంతరాల కారణంగా కొన్ని పనులను తొలగించాల్సి వచ్చినప్పటికీ, అనుమతులు లభించిన పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించినట్లు తెలియజేసారు.దిగువ అహోబిలం రూ.18.7 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు ఇప్పటికే ప్రారంభమైనట్లు తెలిపారు. ఇందులో ఆలయ మ్యూజియం, పార్కింగ్ సౌకర్యాలు, టాయిలెట్ బ్లాకులు, స్ట్రీట్ లైట్లు, మఠాల వద్ద లైటింగ్, సీసీ కెమెరాలు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి

# ఇంటెన్స్ లవ్ స్టోరీ, పీరియడ్ ఫిలింస్ చేయాలని ఉంది: రకుల్ ప్రీత్ సింగ్

తెలుగుతో పాటు బాలీవుడ్‌లో విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ దూసుకుపోతున్న ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్, తాజాగా తన కెరీర్ ఆకాంక్షలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన సినీ ప్రయాణంలో ఇప్పటివరకు పూర్తి స్థాయి, హృదయాలను హత్తుకునే ఇంటెన్స్ లవ్ స్టోరీలో నటించలేదని, అలాంటి ఎమోషనల్ రొమాంటిక్ డ్రామాలో నటించాలనే బలమైన కోరిక ఉందని వెల్లడించారు. అలాగే చారిత్రాత్మక నేపథ్యం ఉన్న పీరియడ్ డ్రామాలు లేదా హర్రర్ జోనర్‌లలో ఇప్పటివరకు భాగం కాలేదని, ఆ జోనర్లలో కూడా విభిన్నమైన ప్రయోగాలు చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు చేసిన పాత్రలకు భిన్నంగా, నటిగా తనలోని సామర్థ్యాన్ని సవాల్ చేసే స్క్రిప్ట్‌లను ఎంచుకోవడమే ఇకపై తన ప్రాధాన్యత అని ఆమె స్పష్టం చేశారు. ఇకపై సినిమాల విషయంలో బిగ్ బ్యానర్ లేదా జానర్ ప్రాధాన్యత కంటే, తను పోషించే పాత్రకు ఎంతవరకు ప్రాధాన్యం ఉందనేది ముఖ్యమని రకుల్ తెలిపారు. కేవలం తెరపై కనిపించడం మాత్రమే కాకుండా, నటిగా తనను మానసికంగా ఉత్తేజపరిచే మరియు కొత్తదనంతో కూడిన సవాలుతో కూడిన పాత్రలనే అంగీకరిస్తానని ఆమె స్పష్టంచేశారు. ప్రముఖ దర్శకుడు నితీశ్ తివారీ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణం'లో రకుల్ శూర్పణఖ పాత్రలో కనిపిస్తున్నారు. రణ్‌బీర్ కపూర్ (రాముడు), సాయి పల్లవి (సీత), యష్ (రావణుడు), కాజల్ అగర్వాల్ (మండోదరి) ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మోస్ట్ అవైటెడ్ చిత్రం మొదటి భాగం నవంబర్ 6న అంతర్జాతీయంగా విడుదల కానుంది.



# పీరియాడిక్ ట్రీట్‌కు సిద్ధం



'ది ప్యారడైజ్' చిత్రం నుంచి ఇటీవల విడుదలైన తెలంగాణ పాపులర్ జానపద గీతం 'ఏష నాగుల కట్టమీద' మ్యూజిక్ ఛార్ట్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న విషయం తెలిసిందే. సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో ఈ పాట సంచలనం సృష్టిస్తున్నది. ఈ నేపథ్యంలో సినిమాపై మరింతగా అంచనాలు పెరిగాయి. నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా ఈ నెల 24న ప్రేక్షకుల ముందుకురాబోతున్నది. షూటింగ్ మొత్తం పూర్తి చేశామని, ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాల్ని వేగవంతం చేశామని మేకర్స్ తెలిపారు. స్థానిక వార్తలు ఈ నేపథ్యంలో గురువారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో నాని పొడవాటి జడలు, గడ్డంతో చేతిలో తుపాకీ పట్టుకొని రగ్గ్‌డ్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఆయన ఈ సినిమాలో జడల్ అనే పాత్రలో కనిపించబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఓవర్‌సీస్ బుకింగ్‌కు అద్భుతమైన స్పందన లభిస్తున్నదని, ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాను పాన్ ఇండియా రేంజ్‌లో భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నామని మేకర్స్ పేర్కొన్నారు. ఎస్‌ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతాన్నందిస్తున్నారు.

# నాకు సంతృప్తిని, రెస్పెక్ట్‌ని ఇచ్చిన సినిమా 'ఇరుముడి'



'చెప్పలేనంత ఆనందాన్నిచ్చిన సినిమా 'ఇరుముడి'. నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు అందరూ హ్యాపీగా ఉన్నారు. నాకు చాలా సంతృప్తిని, రెస్పెక్ట్‌ని ఇచ్చిన సినిమా 'ఇరుముడి'. ఈ క్రెడిట్ అంతా దర్శకుడు శివ నిర్వాణదే. తనో పని రాక్షసుడు.. పర్‌ఫెక్షనిస్ట్. నటుడిగా నాకు ఇంతటి సంతృప్తినిచ్చిన సినిమా మరొకటి లేదు. అందరం ఎంజాయ్ చేస్తూ చేశాం. ఈ ప్రయాణంలో భాగమైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు ' అని అగ్ర కథానాయకుడు రవితేజ అన్నారు. కొత్త సినిమాలు చూడండి ఆయన కథానాయకుడిగా నటించిన డివోషనల్ థ్రిల్లర్ 'ఇరుముడి'. ప్రియ భవాని శంకర్, బేబీ నక్షత్ర, సాయికుమార్ కీలక పాత్రధారులు. శివ నిర్వాణ దర్శకత్వంలో మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై వై.రవిశంకర్, నవీన్ యర్నేని నిర్మించిన ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఇరుముడి' బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్‌లో రవితేజ మాట్లాడారు. చిత్ర దర్శకుడు శివ నిర్వాణ మాట్లాడుతూ 'ఇది ప్రేక్షకుడి విజయం. భరించలేనంత ఆనందాన్నిచ్చిన సినిమా 'ఇరుముడి'. ఇరవై రోజులుగా పరిశ్రమ నుంచి చాలామంది శ్రేయోభిలాషులు ఫోన్లు చేసి అభినందించారు.

వారందరితో మాట్లాడించడానికే ఈ వేడుక. నిజాయితీగా పనిచేస్తే దేవుడే మంచి విజయం ఇస్తాడు. దానికి ఉదాహరణే 'ఇరుముడి'. ఇక నుంచి కూడా ఇంతే నిజాయితీగా పనిచేస్తా' అని ఆనందం వెలిబుచ్చారు. ఇంకా చిత్రబృందంతోపాటు ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి, మలినేని గోపీచంద్, బుచ్చిబాబు సానా, టీజీ విశ్వప్రసాద్, సాహు గారపాటి, కోన వెంకట్, బీవీఎస్ రవి, చిత్ర పంపిణీదారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# డిసెంబర్‌లో వస్తున్న వృషకర్మ



నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న మిథికల్ థ్రిల్లర్ 'వృషకర్మ'. కార్తీక్ దండు దర్శకుడు. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ నిర్మాతలు. మైథాలజీ, మిస్టరీ, థ్రిల్లర్ అంశాల కలబోతగా భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా గురువారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.

ఈ చిత్రంలో నాగచైతన్య ట్రెజర్ హంటర్‌గా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారు. ఆయన మేకోవర్ సరికొత్తగా ఉంటుందని చెబుతున్నారు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉందని, అత్యుత్తమ ప్రమాణాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని మేకర్స్ తెలిపారు. మీనాక్షి చౌదరి, స్పర్ష్ శ్రీవాస్తవ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అజనీష్ బి లోక్‌నాథ్, దర్శకత్వం: కార్తీక్ దండు.

# అలా కనిపించడమే నా లక్ష్యం



కేవలం అందంతో మాత్రమే కాకుండా నటనతో ప్రేక్షకుల మనసుల్ని గెలవాలన్నదే తన లక్ష్యం అంటున్నది కన్నడభామ ఆషికా రంగనాథ్. ఈ గురువారం 'సర్దార్ 2' సినిమా ద్వారా పాన్ ఇండియా ప్రేక్షకులను పలకరించింది ఈ అందాలభామ. పాత్రల ఎంపిక గురించి ఆషికా మాట్లాడుతూ 'సినీరంగంలోకి ప్రవేశించిన రెండుమూడేళ్లకే తెలుగులో అవకాశాలు వచ్చాయి. ఆ టైమ్‌లో ఎలాంటి పాత్రలను ఎంచుకోవాలో కూడా నాకు తెలియదు. వచ్చిన ప్రతి సినిమాకూ ఓకే చెప్పాను. ఇప్పుడు నాలో పరిపక్వత వచ్చింది. స్టార్ హీరోల పక్కన మెరవడం కంటే, ప్రాధాన్యత ఉన్న పాత్రల్లో నటించడానికే ఆసక్తిగా ఉన్నా. కథ విన్నప్పుడు అందులో నా పాత్ర, ప్రేక్షకులపై దాని ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సినిమాలకు ఓకే చెబుతున్నాను. నటించిన ప్రతి సినిమాలోనూ కొత్తగా కనిపించడమే నా లక్ష్యం' అంటూ చెప్పుకొచ్చింది అషికా రంగనాథ్.



# గ్లోబల్ స్టార్స్ కోసం వేట..

## సౌత్ కొరియా సంస్థతో జతకట్టిన రష్మిక..

### యువతకు కీలక సందేశం!

స్టార్ హీరోయిన్ రష్మిక మందన యువతకు స్ఫూర్తినిచ్చే ఓ కొత్త కార్యక్రమంతో ముందుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కే-పాప్ గ్రూప్ బీటీఎస్ సహా ఎన్నో పాప్ గ్రూప్‌లను ప్రపంచానికి పరిచయం చేసిన దక్షిణ కొరియా వినోద సంస్థ 'హైబ్' (HYBE). ఈ సంస్థ భారతదేశంలో 'హైబ్ ఇండియా' పేరుతో ప్రతిభావంతుల అన్వేషణకు ఆడిషన్స్ నిర్వహిస్తోంది. ఈ ప్రతిష్మాత్మక కార్యక్రమానికి రష్మిక మందన భాగస్వామిగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా రష్మిక మాట్లాడుతూ.. తన ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు. "ప్రతి ప్రయాణం ఒక అవకాశంతో, ఆ మొదటి అడుగు వేయడానికి కావలసిన ధైర్యంతో మొదలవుతుంది. నా జర్నీని వెనక్కి తిరిగి చూసుకుంటే, మనపై మనం నమ్మకం ఉంచడం, కష్టపడి పనిచేయడం, ఊహించని అవకాశాలకు సరేననడం ఎంత ముఖ్యమో నాకు తెలుసు" అని ఆమె పేర్కొన్నారు. భారత్‌లో ఇలాంటి అవకాశం రావడం ఇదే మొదటిసారని రష్మిక అభిప్రాయపడ్డారు. "ప్రపంచవ్యాప్తంగా ఎందరో గొప్ప కళాకారులను తీర్చిదిద్దిన హైబ్ సంస్థ, ఇప్పుడు భారతీయ యువతలోని ప్రతిభను గుర్తించడానికి ముందుకు రావడం ఆనందంగా ఉంది. దేశంలో ఎంతోమంది అమ్మాయిలు కళాకారులుగా, పెర్ఫార్మర్‌లుగా ఎదగాలని కలలు కంటారు. వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ప్రతి ఒక్కరూ తమ కలకు ఒక అవకాశం ఇవ్వాలి" అంటూ యువతలో ఆమె స్ఫూర్తి నింపారు. హైబ్ సంస్థ బీటీఎస్‌తో పాటు టీఎక్స్‌టీ (TXT), న్యూజీన్స్, ఇల్లిట్ వంటి ఎన్నో ప్రఖ్యాత కే-పాప్ గ్రూప్‌లను నిర్వహిస్తోంది. ఇక, సినిమాల విషయానికొస్తే.. రష్మిక ఇటీవల షాహిద్ కపూర్, కృతి సనన్‌లతో కలిసి 'కాక్‌టెయిల్ 2' చిత్రంలో కనిపించారు. ప్రస్తుతం ఆమె 'రణబాలి' అనే చిత్రంలో నటిస్తున్నారు. 1870ల కాలంలో దక్షిణ భారతదేశంలో తీవ్రమైన కరువు నెలకొన్న నేపథ్యంలో తన ప్రజలను, ప్రాంతాన్ని కాపాడుకోవడం కోసం ఓ తిరుగుబాటు యోధుడు బ్రిటిష్ కమిషనర్‌ను ఎలా ఎదుర్కొన్నాడు అనే కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతోంది.

# వెంకీ -- త్రివిక్రమ్ మూవీ అప్‌డేట్.. రేపు 'ఆదర్శ కుటుంబం' టీజర్!

టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్, ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం' (హౌస్ నంబర్: 47 / AK 47) సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ సోషల్ మీడియాలో కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాకు సంబంధించిన అఫీషియల్ టీజర్‌ను రేపు మధ్యాహ్నం 12:00 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ చిత్రంలో వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా, నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేష్, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఎస్.ఎస్. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను అక్టోబర్ 2న గాంధీ జయంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. "నువ్వు నాకు నచ్చావ్", "మల్లీశ్వరి" వంటి క్లాసిక్ ఫ్యామిలీ హిట్స్ అందించిన త్రివిక్రమ్ మాటలు, వెంకటేష్ కామెడీ టైమింగ్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో ఈ సినిమాపై సినీ వర్గాల్లోనూ, అభిమానుల్లోనూ విపరీతమైన క్రేజ్ ఉంది.



## ముత్యాలమ్మ కాళీమాత పోచమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన టిజిఎస్ రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర



సికింద్రాబాద్(ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ నియోజకవర్గంలోని లాలాగూడ రైల్వే క్వార్టర్స్ వెనుక ఉన్న శ్రీ సదాశివ దత్తాత్రేయ ముత్యాలమ్మ దేవాలయంలో ముత్యాలమ్మ కాళీమాత పోచమ్మ అమ్మవార్లను తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటీ రామకృష్ణ గంగపుత్ర ఆహ్వానం మేరకు తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవార్లకు అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమంలో రాజేష్ ఖన్నా గంగపుత్ర పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందించిన అన్నదాతలను అభినందించారు ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సీఎంఆర్ఎఫ్ ద్వారా లక్ష్మణ్‌కు రూ.19,000 ఆర్థిక సహాయం



ఉప్పల్ (ప్రశ్న న్యూస్ ) వెంకట సాయి నగర్ కాలనీకి చెందిన లక్ష్మణ్ కి శస్త్రచికిత్స అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.19,000 ఆర్థిక సహాయం మంజూరైంది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ, సహకారంతో ఈ ఆర్థిక సహాయం అందింది.మంజూరైన సీఎం ఆర్ ఎఫ్ చెక్కును కాలనీ అధ్యక్షుడు విజయేందర్ రెడ్డి , కాలనీ సభ్యులు మరియు టీమ్ సభ్యులు కలిసి లక్ష్మణ్ కు అందజేశారు.ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, అవసరమైన సమయంలో వారికి అండగా నిలుస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి సేవలు అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్స సమయంలో సీఎంఆర్ఎఫ్ వంటి ప్రభుత్వ సహాయాన్ని అందించేందుకు ఎమ్మెల్యే చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు.లక్ష్మణ్ కుటుంబానికి ఆర్థికంగా కొంత ఊరట కలిగించేలా సీఎం ఆర్ ఎఫ్ సహాయం అందేందుకు సహకరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కి కాలనీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు రవికుమార్,గోపాల్, సంజీవ, శంకర్ ,ఆర్. గోవింద్, అశోక్, శ్రీనివాస్ గౌడ్, భూపతి నరసింహ, రామకృష్ణ, సి.శేఖర్ , స్వామి , నరేష్, బి .చలపతి రావు, వేణుగోపాల్ ఐలేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయఅటవీ శాఖ అమరవీరుల దినోత్సవం



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)జాతీయ అటవీశాఖా అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని శ్రీకాళహస్తిలోని అటవీశాఖ కార్యాలయం నందు అటవీశాఖ అధికారి ఈ లోకేష్ ఆధ్వర్యంలో అటవీశాఖ రక్షణ కోసం తమ ప్రాణాలను కోల్పోయిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు, ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారి పి లోకేష్ మాట్లాడుతూ నేడు జాతీయఅటవీ శాఖ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకుని అటవీశాఖ రక్షణకై తమ ప్రాణాలను కోల్పోయిన అమరవీరులకు నేడు నివాళులర్పించామని తెలియజేశారు తమ స్టేషన్ పరిధిలోని గతంలో మృతి చెందిన ఇద్దరు అమరవీరుల శ్రీనివాసులు వెంకటేష్ చిత్రపటాలకు నేడు పొలమాలలు వేసి నివాళులు అర్పించి వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

## ఎమ్మార్వో కార్యాలయం వద్ద రైతు సంఘం ధర్నా



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) తిరుపతి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలంటూ శ్రీ కాళహస్తి ఎమ్మార్వో కార్యాలయం వద్ద రైతు సంఘం శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు మించల శివకుమార్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టిన రైతు సంఘం నాయకులు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామానాయుడు పాల్గొని తిరుపతి జిల్లాని కరువు జిల్లాగా ప్రకటించాలంటూ ఎమ్మార్వో సుబ్రహ్మణ్యం కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ.తిరుపతి జిల్లాలో 60 శాతం కంటే తక్కువ వర్షపాతం నమోదయిందని కాబట్టి రైతులు కరువులతో కటకట లాడుతున్నారని తిరుపతి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, తెలుగు గంగ జలాశయం ద్వారా నీటిని విడుదల చేసి శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని చెరువులను నీటిని అందించాలని కోరారు , తద్వారా రైతులకు పంట పొలాలకు నీరు పుష్కలంగా లభిస్తుందని తెలియజేశారు,శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని రామాపురం చెరువులో తెలుగు గంగ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి తిరుపతికి మంచినీటి సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 5 రోజుల బ్యాంకింగ్ అమలులో జాప్యానికి నిరసనగా సమ్మె

### - యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్






హైదరాబాద్(ప్రశ్న న్యూస్)ఐదు రోజుల బ్యాంకింగ్ విధానం అమలులో జాప్యాన్ని నిరసిస్తూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) పిలుపు మేరకు శుక్రవారం దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు సమ్మె చేపట్టారు. యు ఎఫ్ బి యు తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, కె. ఆంజనేయ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమ్మెలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3,500 మంది ఉద్యోగులు పాల్గొన్నట్లు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థానిక ప్రధాన కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఐదు రోజుల బ్యాంకింగ్ విధానం అమలు, బ్యాంకింగ్ రంగంలో ఖాళీ పోస్టుల భర్తీ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం తదితర డిమాండ్లను ప్రభుత్వం, బ్యాంకు యాజమాన్యాలు పరిష్కరించాలని కోరారు. బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగులపై పనిభారం పెరుగుతోందని, సిబ్బంది కొరతతో ఖాతాదారులకు సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను బలోపేతం చేయాలని, ప్రైవేటీకరణ ప్రయత్నాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.బ్యాంకింగ్ రంగంలో ప్రతిపాదిత పనితీరు ఆధారిత ప్రోత్సాహక విధానం (పీఎల్ఐ)పై ఉద్యోగ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఉద్యోగుల మధ్య విభజనకు దారితీసే విధానాలను అమలు చేయవద్దని కోరాయి. బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగులు, అధికారుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన వివిధ సమస్యలపై చర్చించేందుకు సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు, అధికారులు సమావేశాలు నిర్వహించనున్నట్లు యూఎఫ్‌బీయూ ప్రకటించింది. సమస్యలు పరిష్కారం కాకపోతే తదుపరి ఆందోళన కార్యక్రమాలను చేపడతామని తెలిపింది. ఈ కార్యక్రమం లో ఏఐబిఈఏ రాంబాబు, ఎన్ సి బి ఈ ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్, శాండిల్య, వెంకటరామయ్య, అర్జున్, శివ మోహన్, రాజ్ కుమార్, లింగారెడ్డి,శ్రీధర్, రవీంద్రనాథ్, శంకర్, సంబాద్ ఖాన్, నాగేశ్వర్, కృష్ణా రావు, సతీష్ తదితరులు పాల్గొని సంఘీభవాన్ని తెలిపారు.

## ఎర్రచందనం దొంగలు అరెస్ట్



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)శ్రీకాళహస్తి మండలంలోని యార్లపూడి కాలువవద్ద మేళ చూరుగ్రామం నందు కొంతమంది ఎర్రచందనం దొంగలను తరలించడానికి సిద్ధంగా ఉన్నారని సమాచారం మేరకు శ్రీకాళహస్తి అటవీ శాఖ అధికారి పి.లోకేష్ అతని సిబ్బందితో కలిసి అటవీ ప్రాంతంలో పరిశీలించగా,తరలించడానికి సిద్ధంగా ఉన్న ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకున్నారు, నిందితులు పరారీలో ఉండడంతో వారికోసం దాలింపు చర్ల చేపట్టాలని తెలియజేశారు శ్రీకాళహస్తివి శాఖ అధికారి లోకేష్ మాట్లాడుతూ. తమకు అందిన రహస్య సమాచారం మేరకు శ్రీకాళహస్తి మండలంలోని మేళ చూరూ గ్రామం నందు కొంతమంది ఎర్రచందనం తరలిస్తున్నారని తెలియడంతో,హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకున్నామని, నిందితుల పరారీలో ఉన్నట్లు తెలియజేశారు ,ఈ పట్టుకున్న ఎర్రచందనం 40 దుంగలు,400 కేజీలు, ఒకటిన్నర లక్ష విలువ చేస్తుందని తెలియజేశారు.

## భూనిర్వాసితుల కన్నీళ్లు తుడిచే పాలకులు లేరు

**- తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు, గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొట్టాల యాదగిరి**



గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ ) ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన నిరుద్యోగులు, సబ్బండ వర్గాల ఆకాంక్షలు నేటికీ పూర్తిస్థాయిలో నెరవేరలేదని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు, గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొట్టాల యాదగిరి అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఏటిగడ్డ కిష్టాపూర్ ఆర్అండ్ఆర్ కాలనీలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ..

మల్లన్నసాగర్ భూనిర్వాసితుల త్యాగాల ఫలితంగానే రాష్ట్ర ప్రజలకు తాగునీరు అందుతోందని, అయితే తమ సొంత ఊరు, భూములను కోల్పోయిన నిర్వాసితుల కన్నీళ్లు తుడిచే పాలకులు లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

“పుట్టిన ఊరును.. సొంత భూములను వదిలి దిక్కుతోచని స్థితిలో జీవిస్తున్నాం” అంటూ భూనిర్వాసితులు ఆవేదన చెందుతున్నారని యాదగిరి పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు లేక అర్ధాకలితో జీవిస్తున్నారని, తమకు రావాల్సిన ప్యాకేజీలు పూర్తిస్థాయిలో అందడం లేదని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులను ఆశ్రయించినా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు.గత ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం సైతం హామీలు ఇచ్చి మోసం చేస్తోందని ఆయన ఘాటుగా విమర్శించారు.

### ఉద్యమ ఆకాంక్షల కోసం పోరాటం

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల కోసం పుట్టిన టీఆర్ఎస్ పార్టీ.. కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధమవుతోందని కొట్టాల యాదగిరి తెలిపారు. ఉద్యమకారులు, నిరుద్యోగులు, ప్రజలు టీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చి ఉద్యమ ఆకాంక్షల సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పార్టీలో ఉద్యమకారులకు ఎల్లప్పుడూ మొదటి స్థానం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రావణి, పి. లక్ష్మి, ఎంపీటీసీ నర్సింలు, కూరాకుల శ్రీకాంత్, లింగని రాజు, కనకరాజు, నాంపల్లి, స్వామి, మధు, కుమార్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అంతకుముందు ఆర్అండ్ఆర్ కాలనీలో స్థానిక నాయకులు, కార్యకర్తలు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు.

## ఉద్యాన పంటల్లో జీవసాంకేతిక పరిశోధనలకు కీలక ఒప్పందం

**శ్రీ బయోఎస్తటిక్స్‌తో ఉద్యాన విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం**



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) ఉద్యాన పంటల్లో స్థిరమైన, పర్యావరణహిత సాగు విధానాలను ప్రోత్సహించడంతో పాటు రైతులకు ఉపయోగపడే జీవ ఆధారిత సాంకేతికతలను అభివృద్ధి చేసేందుకు శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌కు చెందిన శ్రీ బయోఎస్తటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ (శ్రీబయో)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.ఈ ఒప్పందంలో భాగంగా జీవ ఆధారిత ఉద్యాన సాగు, నేల--మొక్కల సూక్ష్మజీవ వ్యవస్థ (మైక్రోబయోమ్), రైజోస్ఫియర్ నిర్వహణ, జీవ ఆధారిత పంట రక్షణ, వాతావరణ మార్పుల ప్రభావాలను తట్టుకునే పంటల అభివృద్ధి తదితర అంశాలపై సంయుక్తంగా పరిశోధనలు చేపట్టనున్నారు. విశ్వవిద్యాలయం--పరిశ్రమ భాగస్వామ్యంతో శాస్త్రీయంగా నిర్ధారించిన సాంకేతికతలను రైతు క్షేత్రాల్లో పరీక్షించి, విజయవంతమైన వాటిని విస్తృతంగా రైతులకు అందుబాటులోకి తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షోపన్యాసం చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. దండ రాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఉద్యాన పంటల ఉత్పాదకతను పెంచడంతో పాటు రైతులకు ఆర్థికంగా, పర్యావరణపరంగా మేలు చేసే సాగు విధానాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఏ. భగవాన్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అండ్ డైరెక్టర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డా. ఎన్. శ్రీనివాసన్, యూనివర్సిటీ కన్సల్టెంట్ డా. కె. వీరాంజనేయులు, ప్రణాళిక మరియు పర్యవేక్షణ విభాగం డైరెక్టర్ డా. డి. అనితా కుమారి, డా. కె. వెంకటలక్ష్మి, డా. రాజా గౌడ్, శ్రీ బయోఎస్తటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన డా. కె.ఆర్.కె. రెడ్డి, డైరెక్టర్, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ హిత మట్టి గణేశ్ విగ్రహాల తయారీ



గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ ) ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, గజ్వేల్‌లో ఎకో క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థినులు మట్టితో పర్యావరణహిత గణేశ్ విగ్రహాలను తయారు చేశారు. కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఎంతో ఆసక్తి, ఉత్సాహంతో పాల్గొని అందమైన గణేశ్ విగ్రహాలను స్వయంగా రూపొందించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. అనిత అబ్రహం, వైస్ ప్రిన్సిపాల్స్ కమల క్రిస్టియానా, జె. ఉమారాణి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎం.ఎం. లక్ష్మి, వృక్షశాస్త్ర సహాయ ఆచార్యులు ఆర్. సునీత తదితర అధ్యాపకులు విద్యార్థినులు తయారు చేసిన మట్టి గణేశ్ విగ్రహాలను పరిశీలించి, వారి సృజనాత్మకతను, కృషిని అభినందించారు.

### 21 రకాల పత్రుల ఔషధ విలువలపై అవగాహన

కార్యక్రమంలో భాగంగా ఎకో క్లబ్ కోఆర్డినేటర్ ఎస్. వీరయ్య విద్యార్థినులకు గణేశ చతుర్థి పూజలో ఉపయోగించే 21 రకాల పత్రి (ఏకవింశతి పత్ర పూజ) గురించి వివరించారు. బిల్వ, జిల్లేడు, తుమ్మి తదితర పత్రులకు ఉన్న సాంప్రదాయిక ఔషధ విలువలు, వాటిని పూజలో ఉపయోగించడం వెనుక ఉన్న ఆరోగ్యపరమైన, పర్యావరణ ప్రాధాన్యతను వివరించారు.

### పర్యావరణ పరిరక్షణే లక్ష్యం

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారయ్యే విగ్రహాల వల్ల నీటి వనరులకు కలిగే నష్టాన్ని తగ్గించేందుకు వాటికి బదులుగా మట్టి గణేశ్ విగ్రహాలను ప్రోత్సహించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఎకో క్లబ్ చేస్తున్న కార్యక్రమాలను కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందించింది.

# చెత్త శుద్ధిలో కరువైన చిత్తశుద్ధి

- గాడి తప్పిన స్వచ్ఛత - కంపుకొడుతున్న కాలనీలు
- డంపింగ్ యార్డుల్లా మారుతున్న వీధులు, రోడ్లు
- దోమలు, ఈగలు స్వైరవిహారం
- అనారోగ్యం బారిన పడుతున్న నగర ప్రజలు
- ఫలితాలివ్వని జీహెచ్ఎంసీ ప్రణాళికలు
- నగరంలో పగలు దుర్వాసన
- రాత్రి దోమల బెడద




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నగరంలో స్వచ్ఛత గాడి తప్పడంతో ఎక్కడ చూసినా చెత్త కుప్పలే దర్శమిస్తున్నాయి పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో కాలనీలు, డంపింగ్ యార్డులను తలపిస్తు కంపుకొడుతున్నాయి. దుర్వాసనతో జనం రోగాలతో అవస్థలుపడుతున్నారు. స్వచ్ఛ నగరమే లక్ష్యంగా ఎన్ని ప్రణాళికలను రూపొందించినను క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది. చెత్తశుద్ధిలో చిత్తశుద్ధి కరువై ఫలితంగా దోమల బెడద పెరిగి రోగాలు విజృంభిస్తున్నాయి. తడి, పొడి చెత్త సేకరణతో పాటు చెత్త వేసే ప్రాంతాల ఎత్తివేతలో అధికారుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది. ఈ నేపథ్యంలో కాలనీల పరిసరాల్లో గుట్టలుగా పేరుకుపోతున్న చెత్తాచెదారం పేరుకుపోవడం గమనార్హం. పారిశుధ్య నిర్వహణ లోపంతో కాలనీల్లో దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో జనాలు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధులతో బాధపడుతున్నారు. సమయానుకూలంగా మురుగు కాలువల్లో పూడిక తీయకపోవడం వల్ల చెత్త పేరుకుపోయి మురుగు నీరు ప్రవాహం నిలిచి పోవడంతో రోగాలు ప్రబలుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పగలు దుర్వాసనతో, రాత్రి దోమల బెడదతో నరకం చూస్తున్నామని, దీంతో చిన్న పిల్లలు రోగాల బారినపడుతున్నారని, ఫిర్యాదు చేసిన జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. చెత్త నిల్వ ఉంచే ప్రాంతాలను గుర్తించి, వాటిని శాశ్వతంగా తొలగించామని చెబుతున్నను ఆయా ప్రాంతాల్లో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. నగర వ్యాప్తంగా మొత్తం 2600 చోట్ల చెత్త నిల్వ చేసే కేంద్రాలు ఉండగా, జీహెచ్ఎంసీలో విలీనమైన మున్సిపాలిటీల్లోనివి అదనం కావడం గమనార్హం.

## రహదారులపైనే గుట్టలుగా చెత్త కుప్పలు

గత కొంత కాలంగా ఎక్కడ చూసిన రహదారుల వెంట పేరుకుపోయిన చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి. చెత్త వేసే ప్రాంతాలు జీహెచ్ఎంసీ పరిధిలో 2600 ప్రాంతాలను గుర్తించి వాటిని పూర్తి స్థాయిలో ఎత్తివేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పుతున్నను క్షేత్రస్థాయిలో అదనంగా కొత్త కేంద్రాలు పుట్టుకొస్తున్నాయి విమర్శలు వినిపిస్తున్నాయి. స్వచ్ఛ ఆటోల ద్వారా చెత్త సేకరణ సరిగా జరగడం లేదని, ప్రధానంగా కాలనీ ప్రాంతాల్లోని ఖాళీ ప్లాట్లు, రోడ్లపై చెత్తతో పాటు గృహ నిర్మాణ వ్యర్థాలు వేసేస్తుండడం ఆందోళన కలిగిస్తోందని పలు కాలనీల ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యంగా పాతబస్తీలోని 70 శాతం ప్రాంతాల్లో అపరిశుభ్ర వాతావరణం తాండవిస్తుంది. రోడ్లపై చెత్త కుప్పలు, ఇతర వ్యర్థాలు పేరుకుపోవడంతో చార్మినార్ పరిసర ప్రాంతాల్లోని పలు కాలనీల్లో ముక్కు పుటలదిరే దుర్వాసన వస్తున్నదని స్థానికులు చెబుతున్నారు. జోనల్, డిప్యూటీ కమిషనర్లు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించి అక్కడి పరిస్థితులను పరిశీలించాల్సి ఉన్నాను అదెక్కడా జరగడం లేదు. ముఖ్యంగా జోనల్ కమిషనర్ల అలసత్వంతో డిప్యూటీ కమిషనర్లు తమ భాద్యతలను గాలికి వదిలడంతో డంపింగ్ యార్డులో గుట్టగుట్టలుగా వ్యర్థాలు నిండిపోతున్నాయి. పారిశుధ్య విభాగంలో నిత్యం వందలాది కార్మికులు సక్రమంగా విధులకు రావడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జీహెచ్ఎంసీ పరిధిలో పారిశుధ్య విభాగంలో వేలాది మంది కార్మికులు, వందలాది మంది అధికారులు ఉన్నా ఫలితం మాత్రం శూన్యం.

## తనిఖీలు లేకపోవడంతో కుంటుపడిన స్వచ్ఛత

నగరంలోని చార్మినార్, ఖైరతాబాద్, సికింద్రాబాద్, ఎల్బీనగర్, మల్కాజిగిరి జోన్లలోని పలు కాలనీల్లో చెత్త కుప్పలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి.

హోటళ్ల వ్యర్థాలు, రోడ్ల ప్రక్కన వేసే చెత్తాచెదారంతో ఈ ప్రాంతాలు వ్యాధుల వ్యాప్తికి కేంద్రాలుగా మారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే క్షేత్రస్థాయిలో ఈ దుస్థితికి కారణమని విమర్శలు వస్తున్నాయి. జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు ప్రతి రోజు 9,684 మెట్రిక్ టన్నుల చెత్తను తరలిస్తున్నారు. ఇందులో జీహెచ్ఎంసీ పరిధి నుండే 8500 మెట్రిక్ టన్నులు ఉండడం గమనార్హం. అయితే సరైన పర్యవేక్షణ లేకపోవడంతో చెత్తను గుట్టగుట్టలుగా పారబోస్తున్నారు. తద్వారా ఈ ప్రాంతాల్లోని కాలనీలు, పరిసర గ్రామాలు కాలుష్యపు కోరల్లో చిక్కుకుంటున్నాయి. దీనిపై ఫిర్యాదు చేసిన సంబంధిత అధికారుల నుండి స్పందన కరువైందని, వెంటనే ప్రభుత్వం స్పందించి సక్రమంగా చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని నగర వాసులు కోరుతున్నారు.

# కత్తిమీద సాము లాంటిదే కేబినెట్ విస్తరణ

### - విస్తరణ వాయిదా వేయడమే సీఎం రేవంత్ రెడ్డికి సేఫా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో చాలా కాలంగా నలుగుతున్న కేబినెట్ విస్తరణ వ్యవహారం ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చింది. క్రమశిక్షణా రాహిత్యం ఆరోపణలతో కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయడంతో, ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి ఖాళీగా ఉన్న రెండు స్థానాలతో కలిపి ఇప్పుడు మొత్తం ఖాళీల సంఖ్య మూడింటికి చేరింది. అయితే ఈ పరిణామం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఊరట నివ్వకపోగా, సరికొత్త రాజకీయ సవాలును తెచ్చిపెట్టింది. పరిమితంగా ఉన్న ఈ మూడు మంత్రి పదవుల కోసం ఆశావహుల జాబితా చాంతాడంత ఉండటం, ఎవరికి పదవి ఇచ్చినా ఇతరుల నుంచి అసమ్మతి రేగే ప్రమాదం ఉండటంతో విస్తరణ ప్రక్రియ కత్తిమీద సాములా మారింది.

## ఆశావహులుగా పలువురు రెడ్డి సామాజికవర్గ నేతలు

ఈ పోటీలో ప్రధానంగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేతలు ముందంజలో ఉన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వంటి సీనియర్లు మంత్రివర్గంలో చోటు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయితే, ఇప్పటికే కేబినెట్‌లో ముఖ్యమంత్రితో సహా ఈ సామాజిక వర్గానికి గణనీయమైన ప్రాతినిధ్యం ఉంది. ఈ కారణంగా మిగిలిన మూడు ఖాళీల్లో మళ్లీ రెడ్డి వర్గానికి అవకాశం కల్పిస్తే, ఇతర సామాజిక వర్గాల్లో ముఖ్యంగా బిసి, ఎస్టీ, లంబాడా వర్గాల్లో అసంతృప్తి పెరిగే ప్రమాదం ఉంది. పోనీ రెడ్డి వర్గానికి చెందిన సీనియర్లను పక్కనపెడితే, వారు నేరుగా సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగానే తమ అసమ్మతి గళాన్ని విప్పే అవకాశం ఉందనే చర్చ నడుస్తోంది.

## ఉమ్మడి జిల్లాల్లో ఒక్కరికైనా చాన్స్ ఇవ్వకపోతే కష్టం

దీనికితోడు, ప్రాంతీయ ఈక్వేషన్లు కూడా అధిష్ఠానానికి పెద్ద తలనొప్పిగా మారాయి. ఉమ్మడి నిజామాబాద్, హైదరాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరూ లేకపోవడంతో ఆ ప్రాంత నేతలు ప్రాతినిధ్యం కోరుతున్నారు. మరోవైపు, కొండా సురేఖ నిష్క్రమణతో బీసీ సామాజిక వర్గానికి చెందిన స్థానం ఖాళీ కావడంతో, ఆ సామాజిక సమతుల్యతను కాపాడటం కూడా రేవంత్‌కు తప్పనిసరిగా మారింది. బిసి కోటాలో ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య పేర్లు వినిపిస్తుండగా, ఎస్టీ లంబాడా సామాజిక వర్గం నుంచి బాలు నాయక్ లేదా రామచంద్రు నాయక్ తీవ్రంగా ఆశిస్తున్నారు.

## అందుకే రేవంత్ ఆలస్యం చేసే చాన్స్


ప్రస్తుతం రాబోయే స్థానిక సంస్థల , కార్పొరేషన్ ఎన్నికల వేళ పార్టీలో అంతర్గత కలహాలు రావడం కాంగ్రెస్‌కు ఏమాత్రం మంచిది కాదు. పదవి దక్కని సీనియర్లు బహిరంగంగా అసంతృప్తి వెళ్లగక్కితే, అది ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలకు ఆయుధంగా మారుతుంది. అందువల్ల, ఇప్పుడే తొందరపడి కేబినెట్ విస్తరణ చేపట్టి కొత్త వివాదాలు, పార్టీలో తీవ్ర విభేదాలను ఆహ్వానించడం కంటే.. ఈ ప్రక్రియను కొంతకాలం పాటు వాయిదా వేయడమే రేవంత్ రెడ్డికి వ్యూహాత్మకంగా సురక్షితమైన మార్గంగా కనిపించవచ్చు. హైకమాండ్ ఆమోదముద్ర లభించినా, అసమ్మతి సెగను తట్టుకోవడం రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమకు పరీక్షగా నిలవనుంది. పదవుల భర్తీ కంటే ముందు ఆశావహులను సముదాయించడం, కార్పొరేషన్ ఛైర్మన్ పదవులతో నామినేటెడ్ పోస్టుల్లో వారికి ప్రాధాన్యత ఇచ్చి బుజ్జగించడం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించిన తర్వాతే రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణపై ముందడుగు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# హైడ్రా కొత్త పోర్టల్‌లో ఎఫ్‌టీఎల్ వివరాలు

### - హైడ్రా కొత్త వెబ్ పోర్టల్ ప్రారంభం.

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ పౌరులకు కీలక సమాచారాన్ని ఒకే వేదికపై అందించే దిశగా హైడ్రా కీలక అడుగు వేసింది. ఇందులో భాగంగా శుక్రవారం తన అధికారిక వెబ్‌సైట్/పోర్టల్‌ను ప్రారంభించింది. ఏజెన్సీ కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఈ పోర్టల్‌ను ఆవిష్కరించారు. చెరువులు, వరదలు, భూ రికార్డుల వంటి పలు ముఖ్యమైన సేవలను ఈ పోర్టల్ ద్వారా ప్రజలు సులభంగా పొందవచ్చు. ఈ పోర్టల్ ద్వారా ముఖ్యంగా ఇళ్లు, స్థలాలు కొనుగోలు చేసే వారికి ఎంతో ప్రయోజనం చేకూరనుంది. చెరువులు, ఇతర నీటి వనరుల సమీపంలో ఆస్తులను కొనుగోలు చేసే ముందు వాటి పూర్తిస్థాయి నీటిమట్టం, బఫర్ జోన్ వివరాలను దీని ద్వారా ధ్రువీకరించుకోవచ్చు. ఇందుకోసం హెచ్ఎండీఏ లేక్స్ పోర్టల్‌కు నేరుగా యాక్సెస్ కల్పించారు. అలాగే జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోని వరద, నీటి ముంపు ప్రాంతాల ప్రత్యేక మ్యాపులను కూడా ఇందులో పొందుపరిచారు. వీటితో పాటు వాతావరణ సమాచారం, వర్షపాతం వివరాలు, హైదరాబాద్ డాప్లర్ రాడార్ సమాచారం కూడా అందుబాటులో ఉంటాయి. భూ రికార్డుల కోసం తెలంగాణ ప్రభుత్వ 'భూ భారతి' పోర్టల్‌కు నేరుగా లింక్ ఇచ్చారు. దీని ద్వారా సర్వే నంబర్ లేదా పట్టాదారు వివరాలతో



భూ సమాచారాన్ని తెలుసుకోవచ్చు. హైడ్రా చేపడుతున్న చెరువుల పునరుద్ధరణ పనుల పురోగతి, ఫోటోలు, వీడియోలను కూడా ఈ పోర్టల్‌లో వీక్షించవచ్చు. ఏజెన్సీ అధికారిక ప్రకటనలు, అత్యవసర సహాయ సమాచారం కూడా ఇందులో లభిస్తాయి.

# కొండా సురేఖకు మీనాక్షి నటరాజన్ ఫోన్

### - వ్యక్తిగత విభేదాలు పక్కనపెట్టి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచన



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ మాజీ మంత్రి కొండా సురేఖకు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో, సురేఖతో ఆమె నేరుగా సంభాషించినట్లు తెలియడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్ర రాజకీయాలు, పార్టీలో చోటుచేసుకుంటున్న తాజా పరిణామాలపై వీరిద్దరి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. వ్యక్తిగత అంశాలు, అంతర్గత విభేదాలను పక్కనపెట్టి పార్టీ కార్యక్రమాల్లో తిరిగి చురుగ్గా పాల్గొనాలని ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్.. కొండా సురేఖకు సూచించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిఫార్సు మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించిన సంగతి తెలిసిందే. కేబినెట్ నుంచి తప్పించిన తర్వాత జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలకు సురేఖ గైర్హాజరు కావడం కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో, పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకే ఇన్‌ఛార్జ్ నేరుగా సురేఖతో మాట్లాడినట్లు సమాచారం. ఈ ఫోన్ కాల్ అనంతరం సురేఖ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా లేదా అన్నది ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

# రేవంత్ డైరెక్షన్‌లోనే అంతా జరిగింది

### - జాతీయ మహిళా కమిషన్‌కు సబితా ఇంద్రారెడ్డి ఫిర్యాదు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ముట్టడి సందర్భంగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు విచక్షణారహితంగా దాడి చేశారని ఆరోపిస్తూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఢిల్లీ వేదికగా తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆమె జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌తో పాటు జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులకు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె, తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద జరిగిన ఘటనలు దేశంలోనే ఎక్కడాలేని విధంగా కౌరవసభను తలపించాయని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుందని, అయితే 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న తమను శాసనసభ లోపలికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారని సబితా ఇంద్రారెడ్డి వాపోయారు. కనీసం మహిళా ప్రజాప్రతినిధులనైనా సభలోకి అనుమతించాలని విన్నవించినా పోలీసులు పట్టించుకోలేదని, మహిళా ఎమ్మెల్యేల జుట్టు పట్టుకుని లాగడమే కాకుండా, పురుష ఎమ్మెల్యేలను కిందపడేసి తొక్కేశారని ఆరోపించారు. ఈ తోపులాటలోనే మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి కిందపడిపోయారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యక్ష ఆదేశాలతోనే పోలీసు బలగాలు తమపై ఈ స్థాయిలో విరుచుకుపడ్డాయని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు.శాసనసభ లోపలైనా ఈ దాడిపై ప్రభుత్వం చర్చ జరుపుతుందని, సీఎం లేదా హోంమంత్రి బాధ్యత వహించి మాట్లాడతారని భావించామని, కానీ దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకపోగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపైనే ఎదురు కేసులు బనాయించారని సబిత ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ఎమ్మెల్యేలను లైంగికంగా వేధించారంటూ అసత్య ఫిర్యాదులు చేయించడం, కేసీఆర్ నివాసం వద్దకు నిరసనకారులను పంపడం వంటివన్నీ సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే జరిగాయని ఆరోపించారు. రాష్ట్రంలో న్యాయం జరగకపోవడం వల్లే తాము ఢిల్లీకి వచ్చి జాతీయ కమిషన్లను ఆశ్రయించాల్సి వచ్చిందని, ఇది తెలంగాణ ప్రభుత్వానికి సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. వంద రోజుల్లో ఇస్తామన్న హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు మహిళా కానిస్టేబుళ్లను అడ్డుపెట్టుకుని 'శిఖండి రాజకీయాలు' చేస్తోందని ధ్వజమెత్తారు. 22ఏ పేరుతో కోటి ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చి భారీ భూదందాకు తెరలేపారని విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఈ దాడుల ఘటనలపై సమగ్ర లేఖలు రాస్తున్నామని, కాంగ్రెస్ నాయకత్వం దీనిపై వెంటనే స్పందించి సమాధానం చెప్పాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

# 22ఏ అనేది పొరపాటు కాదు..

# కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దుర్మార్గం: హరీశ్ రావు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో నిషేధిత భూముల జాబితా 22ఏ వివాదంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 22ఏ జాబితాలో భూములను చేర్చడం కేవలం సాంకేతిక పొరపాటు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం దురుద్దేశంతో చేసిన పెద్ద దుర్మార్గమని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో 22ఏ బాధితులతో బీఆర్ఎస్ నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 'భూ భారతి' పేరుతో ప్రజల భూములకు 'భూ హారతి' పడుతోందని ధ్వజమెత్తారు.దముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను పక్కనపెట్టి భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారని, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 30 వేల ఎకరాల పాలిటెక్నిక్ కళాశాలల భూములపై కన్నేశారని హరీశ్ రావు ఆరోపించారు. భూ సమస్యల పరిష్కారానికి ఫోన్ చేస్తే చాలని ప్రచారం చేసుకున్నారని, కానీ నేరుగా వెళ్లి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసినా బాధితులకు ఎలాంటి పరిష్కారం దొరకడం లేదని ఎద్దేవా చేశారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తున్న ప్రభుత్వం... బడా బాబులు నిర్మించిన అక్రమ నివాసాల జోలికి మాత్రం వెళ్లడం లేదని విమర్శించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఏమాత్రం నైతిక బాధ్యత ఉన్నా వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. 2ఏ నిషేధిత జాబితా నుంచి ముఖ్యమంత్రి నివాసాన్ని తొలగించినప్పుడు, అదే జాబితాలో ఉన్న సామాన్య ప్రజల నివాసాలను, భూములను ఎందుకు తొలగించడం లేదని నిలదీశారు. తక్షణమే పేదల, సామాన్యుల ఆస్తులను 22ఏ జాబితా నుంచి తొలగించాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ ముందుండి పోరాటం చేస్తుందని హరీశ్ రావు స్పష్టం చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.no : 12-13-1282, Flat No : 407, Mehtab Arcade, Tarnaka Main Road, Opp.Ganesh Temple, Secunderabad - 500017, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588